

0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్


Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 47 విశాఖపట్నం, 25 నవంబరు 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## అకస్మాత్తుగా ఎంపీ జీవీఎల్ పక్కన ప్రత్యక్షమైన లోకల్ బాయ్ నాని




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో అగ్నిప్రమాదంలో బోట్లు దగ్ధమైన ఘటనలో పోలీసులకు ఎటువంటి క్లూస్ లభించలేదు. ప్రస్తుతం వాసుపల్లి నాని, అల్లిపిల్లి సత్యం అనే ఇద్దరినీ అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వాసుపల్లి నాని ఫిషింగ్ హార్బర్‌లో కొన్ని బోట్లకు వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. సత్యం అక్కడ వంటచేసే వాడిగా చెబుతున్నారు. సత్యం వంట చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తూ అగ్నిప్రమాదం జరిగి ఉండే అవకాశం లేకపోలేదన్న కోణంలోనూ విచారణ జరుగుతున్నట్టు సమాచారం అందుతోంది. కాగా ఈ ప్రమాదంలో తొలుత అభియోగాలు ఎదుర్కొన్న లోకల్ బాయ్ నానిని గురువారం సాయంత్రం వదిలేశారు పోలీసులు. విడుదల అనంతరం బీజేపీ ఎంపీ జీవీఎల్‌ను కలిసి తను తప్పు చేయలేదంటూ అవేదన వ్యక్తం చేశాడు నాని. నానిపై ఆధారాలు లేకుంటే ఎందుకు ఇల్లీగల్ కస్టడీలో ఉంచుకున్నారంటూ పోలీసులను ప్రశ్నించారు జీవీఎల్.

మరోవైపు ఏపి హైకోర్టులో గురువారం హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు యూట్యూబర్ నాని కుటుంబ సభ్యులు. అగ్ని ప్రమాదం ఘటనపై ప్రమేయం లేనప్పటికీ నానిని పోలీసులు అదుపులో ఉంచుకున్నారంటూ కోర్టులో పిటిషన్ వేయడంతో అలెర్టయిన పోలీసులు నానిని విడుదల చేశారు. అయితే తన పరువుకు


(మిగతా 2లో)


## బీచ్ క్లీనింగ్ యంత్రాలతో సముద్ర ప్రాంతాన్ని మరింత పరిశుభ్రపరచండి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బీచ్ క్లీనింగ్ యంత్రాలతో విశాఖ సముద్ర తీర ప్రాంతాన్ని మరింత పరిశుభ్రపరచాలని జివిఎంసి కమిషనర్ సిఎం. సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా బీచ్ రోడ్డులోని బీచ్ క్లీనింగ్ యంత్రాలను బీచ్ లోకి దిగే ప్రాంతాలైన ఆర్కే బీచ్, కోకో హెరినా-1, తెన్నేటి పార్కు, వైయస్సార్ వ్యూ పాయింట్, సాగర్ నగర్, రుషికొండ, భీమిలి ప్రాంతాలను బీచ్ క్లీనింగ్ మెషిన్ సరఫరా చేసిన ఫామ్ టెక్ ప్రతినిధులతో, జివిఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ



బీచ్ క్లీనింగ్‌లో భాగంగా క్లీనింగ్ యంత్రాలు బీచ్‌లోకి దిగే మార్గాలను పరిశీలించామని తెలిపారు. బీచ్ క్లీనింగ్ యంత్రాలు పనితీరు, పనివేళలను ఫామ్ టెక్ ప్రతినిధులను, అధికారులను అడిగి తెలుసుకుని, విహారయాత్రికులు, పర్యాటకులు అధికంగా బీచ్‌లను సందర్శిస్తున్నందున బీచ్‌లో వ్యర్థాలు లేకుండా ప్రతిరోజు ఉదయం, సాయంత్రం క్లీనింగ్ యంత్రాలతో పరిశుభ్రపరిచి సముద్ర ప్రదేశాలను


(మిగతా 2లో)


## చంద్రబాబుపై సీఐడీ నెక్ట్స్ స్టెప్- హైకోర్టు కీలక ఆదేశాలు..!

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబును సీఐడీ కేసులు వెంటాడుతున్నాయి, స్కిల్ కేసులో బెయిల్ దక్కిన చంద్రబాబు, ఈ నెల 30వ తేదీ నుంచి యధావిధిగా తన రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనే అవకాశం ఉంది. అటు సుప్రీంలో విచారణ పూర్తయిన స్కిల్ క్వాష్ పిటీషన్ పైన తీర్పు వెల్లడి కావాల్సి ఉంది. ఇదే సమయంలో చంద్రబాబు పైన నమోదైన ఇతర కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులో విచారణ సాగింది. కోర్టు ఈ కేసుల్లో కీలక ఆదేశాలు జారీ చేసింది.




టీడీపీ అధినేత చంద్రబాబుకు ఏపీ హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ పై విచారణను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఈ నెల 29కి వాయిదా వేసింది.సీఐడీ తరపున అడ్వకేట్ జనరల్ వాదనల కోసం ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసును ఈనెల 29న, ఇసుక కేసును ఈనెల 30కి హైకోర్టు వాయిదా వేస్తూ నిర్ణయించింది. తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంత వరకు చంద్ర బాబు విషయంలో ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని


(మిగతా 2లో)


## ఐదు రాష్ట్రాల్లోనూ అధికారంలోకి బీజేపీ

తెలంగాణ ఏర్పాటులో బీజేపీ కీలక పాత్ర పోషించిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కేవలం కేసీఆర్ ఒక్కడి వల్లే తెలంగాణ ఏర్పడలేదని తెలిపారు. తెలంగాణలో ఏర్పడేదీ బీజేపీ సర్కారేనని స్పష్టం చేశారు. ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో ప్రచారంలో బీజేపీ దూకుడు కనబరుస్తోంది. ఇప్పటికే ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహా పలువురు ముఖ్యనేతలు ప్రచారంలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. తాజాగా తెలంగాణలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రచారం నిర్వహించారు. మల్కాజిగిరి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీజేపీ అభ్యర్థుల తరపున రోడ్ షో నిర్వహించారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది అధికారమే లక్ష్యంగా



ప్రధాన పార్టీలు హోరాహోరీగా ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నాయి.

రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరి రోజున, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రోడ్ షో నిర్వహించారు. అనంతరం తెలంగాణలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఐదు రాష్ట్రాల్లోనూ భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రానున్నట్లు స్పష్టం చేశారు. స్వాతంత్ర్య అనంతరం అవినీతి ఆరోపణలు లేని కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు లేదని కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీ మంత్రులు కూడా అవినీతి ఆరోపణలతో జైలుకు వెళ్లాల్సి వచ్చిందని గుర్తు చేశారు.

రాజస్థాన్‌లో మహిళలను రక్షించడంలో సీఎం అశోక్ గెహ్లాట్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన మండిపడ్డారు. ఇలాంటి ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే హక్కు లేదని అన్నారు. రాజస్థాన్‌లో పరిస్థితి చాలా దారుణంగా ఉందని, ఒక మహిళా ఎమ్మెల్యే కూడా తనకు భద్రత లేదని భావించారని అన్నారు. రాష్ట్రంలో జరిగిన పలు హత్యలు, పేపర్ లీకేజీల ఘటనలను కూడా ప్రస్తావించిన ఆయన,


(మిగతా 2లో)


## పెండింగ్ ఓటర్లపై ప్రత్యేక దృష్టి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపకల్పనలో భాగంగా పెండింగ్ ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించామని జిల్లా కలెక్టర్ డా॥ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా పెండింగ్ ఓటర్లు, 18 ఏళ్ళు నిండిన ఓటర్ల గుర్తింపు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టొరేట్ వీసీ హాలు నుంచి జిల్లా కలెక్టర్ డా॥ఎ.మల్లిఖార్జున, జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఫారం - 6,7,8 పెండింగ్ విషయంలో ప్రత్యేక దృష్టిని సారించినట్లు చెప్పారు. ఇందుకోసం ప్రత్యేకంగా సిబ్బంది పనిచేస్తున్నారని, రానున్న మూడు రోజుల్లో ప్రక్రియ


(మిగతా 2లో)





## మనిషి బంగారం.. మనసు స్వాతిముత్యం








ఆనందాన్ని పొందుతారు వెంకటేశ్వరరావు.

తాను చేస్తోన్న సేవాకార్యక్రమాలకు వెంకటేశ్వరరావు సంతృప్తి చెందడం లేదు. ఈ సేవలను మరింత విస్తృతం చేయాలని ఆయన భావిస్తున్నారు. ఇందుకోసం ఒక చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేశారు. ఆ ట్రస్ట్ ద్వారా ఎక్కువ మందికి వైద్య సేవలు అందించాలన్నది వెంకటేశ్వరావు తపన. ఒక

కోట్లకు పడగలెత్తి ఆ పడగలపై కోటలు కట్టేసి అందులో కాలిపై కాలేసుకుని కూర్చోవచ్చు.

ప్రపంచాన్ని కరెన్సీ కట్టలతో కొని పారేయచ్చు. ఏం కావాలంటే అది చేయచ్చు కానీ మనుషుల మనసుల్లో కూసింత చోటు సంపాదించడం మాత్రం ఈ పనుల వల్ల సాధ్యం కాదు.

సంపాదన అంటే డబ్బులు ఆర్జించడం కాదని నమ్మేవాళ్లూ ఉంటారు. వాళ్లు జనం మనసుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టుకుని చిరస్థాయిగా నిలిచిపోతారు. అటువంటి అభిమాన ధనుడే మన ముత్యాల వెంకటేశ్వర రావు.

అనకాపల్లి నర్సింగరావు పేటకు వెళ్తే ఓ ఇంటి వద్ద నిత్యం జనంతో కిటకిటలాడిపోతూ ఉంటుంది. అక్కడకు వచ్చే వారంతా ఏదో ఒక సమస్యతో వస్తూ ఉంటారు. తమ గోడు చెప్పుకుంటే ఆ ఇంటి ఆసామి ఓపిగ్గా విని మనసారా ఎంతో కొంత సాయం చేస్తాడనే అందరూ ఆ ఇంటికి వచ్చేది.

ఆ ఇంట్లో కొలువు తీరిన బంగారమే మన ముత్యాల వెంకటేశ్వరరావు.

ముత్యాల గార్మెంట్స్ పేరిట వస్త్ర వ్యాపారం చేసే ముత్యాల వెంకటేశ్వరరావుకు మరికొన్ని వ్యాపారాలు ఉన్నాయి.

అందులో వచ్చిన లాభాలను బ్యాంకు ఖాతాల్లో దాచుకుని వెనకేసుకోవచ్చు. పది తరాలకు సరిపడ పోగు చేయచ్చు. కానీ ముత్యాల వెంకటేశ్వరావు అలా అలోచించలేదు. తనకు వచ్చిన లాభాల్లో కొంత భాగాన్ని సాటి మనిషికి సాయం చేయడానికి వినియోగించాలన్న మంచి తలంపు రావడమే ఆలస్యం దాన్ని అమల్లో పెట్టేశారు వెంకటేశ్వరరావు.

ఆయన చేసే సాయాలకు , దానాలకు కొదవే లేదు. లెక్కకు మించిన గుప్త దానాలతోనూ పదిమందినీ ఆదుకుంటూ అదే పరమార్థంగా హాయిగా జీవితాన్ని ముందుకు నడిపించేస్తున్నారు వెంకటేశ్వరరావు.

అనకాపల్లి పార్లమెంటు నియోజక వర్గం పరిధిలో మారు మూల గ్రామాల నుంచి కూడా ప్రజలు వచ్చి మా ఊళ్లో ఓ గుడి కట్టుకుంటామనో ఉన్న గుడికి ఫలానా సదుపాయం లేదనో చెబితే చాలు మరో ఆలోచనే లేకుండా వేలు, లక్షలు సాయం అందిస్తూ ఉంటారు వెంకటేశ్వరరావు.

రక రకాల ఆటల్లో రాటుదేలి ఉన్నత స్థాయి క్రీడల్లో పాల్గొనేందుకు స్థోమత లేని నవ యువకులకు ఆర్థిక సాయం అందించి ప్రోత్సహిస్తున్నారు వెంకటేశ్వరరావు. అలాగే తెలివి తేటలు ఉండి చదువుకోవాలన్న జిజ్ఞాస ఉండి కేవలం పేదరికం కారణంగా చదువు కొనలేకపోయిన వారు చదువుకు దూరం కాకూడదని తన వంతు సాయాన్ని అందిస్తూ వారికి ఉన్నత చదువులు అందుబాటులోకి తెస్తున్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకుండే రక రకాల సమస్యలను తనకు తోచిన మార్గంలో పరిష్కరిస్తూ అందులోనే గొప్ప

పక్క నిజాయితీగా వ్యాపారాలు చేసుకుంటూనే మరో పక్క వ్యాపారంలో వచ్చిన లాభాలను మందికి పంచిపెట్టే మంచి కార్యక్రమాలు చేస్తోన్న వెంకటేశ్వరరావు చాలా మందికి ఆదర్శనీయులే అంటున్నారు అనకాపల్లి వాసులు. ఇటువంటి వారు జిల్లాకు ఒకరున్నా ఎన్నో అద్భుతాలు జరగుతాయని వారంటున్నారు.

నిజానికి వెంకటేశ్వరరావు ఓ దశలో వ్యాపారంలో భారీగా నష్టపోయారు. ఆయన వ్యాపారం బాగా దెబ్బతింది. అయితే ఆయన కృంగిపోలేదు. రెట్టించిన ఉత్సాహంతో మళ్లీ సున్నా నుంచి వ్యాపారం మొదలెట్టారు. తన తెలివితేటలు, నిజాయితీతో వ్యాపారాన్ని అభివృద్ధి చేశారు. కొన్నేళ్ల తర్వాత తిరిగి పూర్వపు వైభవాన్ని అందుకున్నారు. తన జీవితంలోని ఈ ఎత్తు పల్లాలే తనకు ఎన్నో పాఠాలు నేర్పాయంటారు వెంకటేశ్వరరావు. కష్టాలు, సుఖాలు ఒకదాని తర్వాత ఒకటి వచ్చిపోతూ ఉంటాయి. రెంటినీ సమానంగానే తీసుకుంటాను అంటున్నారు ముత్యాల.

వ్యాపారంలో నష్టపోయిన సమయంలోనే నిరుపేదల కష్టాలను మరింత ఎక్కువగా అర్థం చేసుకోగలిగానంటారు ముత్యాల. అందులోంచే అందరికీ సాయం చేయాలన్న ఆలోచన వచ్చిందని ముత్యాల వివరించారు. ఉచిత వైద్య సేవలతో పాటు, గ్రామీణ ప్రాంత పేద ప్రజలను ఉచిత తీర్థయాత్రలకు భోజనాలతో సహా అన్ని సౌకర్యాలతో పంపిస్తున్నారు.

ఈ సాయాలకు, దానాలకు అంతు లేదా అని ఎవరైనా అడిగితే దేవుడు మనకి డబ్బులు ఇచ్చేది పది మందికీ అందించమనే కదా అని ఎంతో వినయంగా అంటారు వెంకటేశ్వరరావు. తాను జీవిస్తూ చుట్టూరా ఉన్న జీవితాల్లో వెలుగులు నింపాలని తపించే వెంకటేశ్వరరావు నిజంగా ఓ స్వాతి ముత్యమే.

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్)**

# బిఆర్‌టిఎస్ రోడ్డు విస్తరణ భాదితులకు న్యాయం చేస్తాం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జివిఎంసి పరిధిలో గల సింహాచలం తొలి పావంచ నుండి అడివివరము జంక్షన్ వరకు బిఆర్ టిఎస్ రోడ్డు విస్తరణలో ఆస్తులు, భవనాలు కోల్పోయిన నిర్వాసితులందరికి నష్టపరిహారాన్ని అందించి న్యాయం చేస్తామని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. శుక్రవారం అయన భీమిలి నియోజక వర్గ శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జివిఎంసి టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు బిఆర్ టిఎస్ రోడ్డు విస్తరణ భాదితులతో కలసి వాసుదేవ కళ్యాణ మండపం నందు సమావేశం నిర్వహించారు.



ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ రోడ్డు విస్తరణలో స్తలాలు కోల్పోయిన వారందరికి నష్ట పరిహార విషయంలో ఆందోళన చెందొద్దని, భాదితుల సమస్యల మేరకు న్యాయం చేస్తామని, సగం ఇల్లు కోల్పోయి, మిగిలిన స్తలంలో ఇల్లు నిర్మించుకొనేందుకు జివిఎంసి కమీషనర్ అనుమతినిస్తారని అన్నారు. పూర్తిగా ఇల్లు కోల్పోయిన సుమారు 70 మందికి 1 సెంట్ స్తలం చొప్పున ఇచ్చే ఏర్పాట్లు చేస్తామని, ఖాళీ స్తలలకు టిడిఆర్‌లు ఇప్పిస్తామని ముఖ్యమంత్రి భాదితులందరికి సమన్యాయం చేస్తున్నారన్నారు. అనంతరం పలువురు భాదితులు మాట్లాడుతూ గోశాల నుండి అడవివరం వరకు రెండు వైపులా ఒకే మార్కెట్ విలువను నిర్ణయించాలని, కొంతమందికి పూర్తిగా వ్యాపారానికి సంబంధించిన ఆస్తులు పోయాయని వారికి ఉపాది కల్పించే మార్గాలను చూపాలని, నష్ట పరిహార చెక్కులు అందరికి వచ్చేలా చూడాలని శాసన సభ్యులను, కమీషనర్‌ను కోరారు. భాదితుల సమస్యలను సానుకూలంగా విని సామరస్య పూరితంగా పరిష్కరించి అందరికి సమన్యాయం చేసేలా అధికారులు చర్యలు చేపట్టేలా ఆదేశాలు ఇవ్వాలని కమీషనర్‌ని శాసనసభ్యులు కోరారు.

అనంతరం కమీషనర్ స్పందిస్తూ ఈ బిఆర్ టిఎస్ రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోయిన భాదితులు ఎవరూ కూడా అధైర్య పడవద్దని, ఆందోళన చెందవద్దని, అందరికి సమన్యాయం జరుగుతుందని అన్నారు. ఈ రోడ్డు విస్తరణ విశాఖ నగర అభివృద్ధి కార్యక్రమంలో భాగామేనని, కొంత మంది ఆస్తులు కోల్పోయినా లక్షల మంది దైవ మార్గానికి చేరే ప్రయాణికులకు సౌకర్యం కలుగుతుందని ప్రతి ఒక్కరు భావించాలని నిర్వాసితులను కోరారు. నిర్వాసితులందరికీ సమన్యాయం చేసేలా ఇప్పటికే ప్రత్యేక హెల్ప్ డిస్క్‌ని ఏర్పాటు చేయడమయిందని, చాలా మందికి ఇప్పటికే స్ట్రక్చరల్ కాంపెన్సేషన్‌ను కూడా ఇవ్వడం జరుగుచున్నదని, ఆస్తులు కోల్పోయిన నిర్వాసితులు హెల్ప్ డిస్క్ నందు పూర్తి సమాచారంతో కూడిన దస్తావేజులను సమర్పించినట్లయితే అధికారులు పరిశీలించి స్ట్రక్చరల్ కాంపెన్సేషన్‌ను అందరికి అందించడం జరుగుతుందన్నారు. టౌన్ ప్లానింగ్ కమిటీ ఆమోదం మేరకు అందరకి టిడిఆర్‌లను కూడా అందిస్తామన్నారు. ఈ హెల్ప్ డిస్క్ నందు అసిస్టెంట్ సిటీ ప్లానర్, టౌన్ ప్లానింగ్ సుపర్వైజర్ ప్రతి రోజు ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు 27.11.2023 వరకు నిర్వాసితుల నుండి దస్తావేజులు తీసుకొనుటకు సేవలు అందిస్తారని కమీషనర్ తెలిపారు.

అనంతరం 98వ వార్డ్ కార్పోరేటర్ పిసిని వరహాలక్ష్మి నరసింహం మాట్లాడుతూ నిర్వాసితులు 270 మంది స్తలాలు కోల్పోయారని, వారికి స్ట్రక్చరల్ కాంపెన్సేషన్, టిడిఆర్‌లను డిసెంబర్ 1వ తేదీ నాటికి తప్పకుండ ఇవ్వాలని, భాదితులను అందరిని ఆదుకోవాలని శాసన సభ్యులను కమీషనర్‌ని కోరారు.

ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సుధాకర్, రమణ మూర్తి, డిసిపి పద్మజ, ఎసిపి వెంకటేశ్వరరావు, చినగదిలి ఎం.ఆర్.ఒ. ఎస్.రమణయ్య, పలువురు భాదితులు పాల్గొన్నారు.

## పంచాంగం

శనివారం 25-11-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
కార్తీక మాసం

తిథి : శు. త్రయోదశి సా. 04.37
నక్షత్రం : అశ్వని ప. 02.33
వర్జ్యం : ప. 01.02 ల 02.32

## హైదరాబాద్‌లో తగ్గుముఖం పట్టిన చికెన్ ధరలు

హైదరాబాద్‌లో మొన్నటి దాకా భారీగా ఉన్న చికెన్ ధరలు తగ్గుముఖం పట్టాయి. గత 20 రోజుల వ్యవధిలో చికెన్ ధరలు ఏకంగా 22 శాతం తగ్గాయి. నవంబర్ 3న లైవ్ చికెన్ కిలో ధర రూ. 140గా ఉండగా ఇప్పుడు ధర రూ. 126కు పడిపోయింది. స్కిన్, విత్‌ఔట్ స్కిన్, బోన్ లెస్ చికెన్ ధరల్లో కూడా తగ్గుదల ఇదేమాదిరి ఉంది.

చికెన్ ధరల తగ్గుదలపై ఈగల్ ఫిషరీస్ ప్రొప్రైటర్ సయ్యద్ ఫయాజుద్దీన్ స్పందిస్తూ చికెన్‌కు డిమాండ్ తగ్గి, సప్లై పెరగడంతోనే ధరలు తగ్గుముఖం పట్టాయని చెప్పారు. అక్టోబర్ 29న కార్తీక మాసం ప్రారంభమయిన సంగతి తెలిసిందే. హిందూ మతానికి చెందిన ఎంతో మంది ఈ మాసాన్ని పవిత్రంగా భావిస్తుంటారు. మాంసాహారానికి దూరంగా ఉంటారు. దీనికి తోడు, లక్షలాది మంది అయ్యప్ప దీక్ష తీసుకుంటుండటంతో వారు కూడా మాంసాహారానికి దూరంగా ఉన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో చికెన్ ధరలు తగ్గుముఖం పట్టాయి అని వివరించారు.

# ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ నియోజకవర్గంలో తప్పని నిండు గర్భిణీ డోలీ మోతలు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** మర్రి శాంతి( 22) అనే కొందు ఆదివాసి గిరిజన మహిళ లోసింగి గ్రామానికి చెందిన మహిళ. రోడ్డు సౌకర్యం లేక ప్రసవ సమయంలో డోలీ మొతలు తప్పటం లేదు మైదాన ప్రాంతాల్లో కుడా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అంటూ బాధపడ్డారు.

అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం రోలుగుంట మండలం అర్ల పంచాయతీ లోసింగి రెవిన్యూ గ్రామంలో 250 మంది ఎస్టి కొందు ఆదివాసి గిరిజనుల జనాభా జీవనం సాగిస్తున్నారు.

కొండ శిఖర గ్రామానికి చెందిన లోసింగి గ్రామం మర్రి శాంతి (22) కి రెండో కాన్పు సమయం. తెల్లవారు జాము మూడు గంటలకి పురిటి నొప్పులతో బాధపడుతున్న అమెను చిమ్మ చీకటిలో డోలు కట్టి తీసుకెళ్లాలంటే చీకటిగా ఉండటం వల్ల తెల్లవారి ఐదున్నర గంటలకి లోసింగ్ గ్రామం నుండి Y.B. పట్నం గ్రామం వరకు 4 నాలుగు కిలోమీటర్లు డోలీ కట్టి మోసుకుంటూ తీసుకెళ్ళటం జరిగింది. అక్కడనుండి బుచ్చింపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్ళారు.

2020 సంవత్సరంలో తమ గ్రామస్తులందరూ కలిపి వైబి పట్నం నుండి లోసింగి గ్రామం వరకు 4 కిలోమీటర్లు సొంతంగా డబ్బులు వసూలు చేసుకుని కాళ్ల బాట నిర్మాణం చేసుకున్నామన్నారు. 'మా గ్రామంలో కనీసం ఆరోగ్య కార్యకర్త కూడా లేరు. నిండు గర్భిణీని డోలీలో మోసుకుని కొండలు, వాగులు దాటుకుంటూ ఆసుపత్రికి తీసుకెళ్లే పరిస్థితి. నేడు చోడవరం నియోజకవర్గంలో 2022 సంవత్సరంలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం విప్ స్వయానా మా గ్రామానికి గడపగడపకు వైయస్సార్ ప్రోగ్రాంలో వచ్చి రోడ్డు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు' అని గ్రామస్తులు తెలిపారు.

'రోలుగుంట, రావికమతం మండల అభివృద్ధికి ఎస్టీ నిధులు పది లక్షల రూపాయలతో కొంత రోడ్డు పని చేశారు. కానీ 108 వచ్చే అవకాశాలు లేవు, బైకులు తిరగడానికి మాత్రమే పనికొస్తుంది' అని వివరించారు. 'భారీ వాహనాలు వచ్చే పరిస్థితులు లేవు. ఇప్పటికైనా జిల్లా అధికారులు జిల్లా పరిషత్ పాలకవర్గ సమావేశం వద్ద "ఎన్నాళ్ళు మా ఈ డోలీ మోతలు?" అంటూ ఆందోళన చేసి జిల్లా పరిషత్ చైర్మన్ కి వినతి పత్రం ఇచ్చాము' అని పేర్కొన్నారు.

మరో ఇద్దరు కలెక్టర్లకు కూడా వినతి పత్రాలు ఇచ్చాము అని అన్నారు. చెవిటివాడి ముందు శంఖం ఊదినట్టుగా నేడు స్థానిక ఎమ్మెల్యే, అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు అని వాపోయారు. నేడు డిజిటల్ భారత దేశంలో విమానాలు చంద్రమండలం మీదకి ప్రయోగిస్తున్నా మా గ్రామాలకు కనీసం 108 అంబులెన్సులు కూడా రాలేని పరిస్థితిలో ఉన్నామని అన్నారు.

'వారం రోజులు ముందే గర్భిణీలను ఆస్పత్రికి తీసుకువచ్చేయాలని. జిల్లా అధికారులు ఆదేశిస్తున్నారు. కానీ తీసుకొచ్చిన గర్భిణిని చూసేందుకు బుచ్చింపేట P.H.Cలో పగలు తప్ప రాత్రి వేళలో ఎటువంటి వైద్యాధికారులు అందుబాటులో ఉండరు. అనేకసార్లు అనేకమంది ఇబ్బందులు పడుతున్నాము. అక్కడి నుండి నర్సీపట్నం వైద్యాధికారులకి రిఫర్ చేస్తున్నారు. నర్సీపట్నం నుండి విశాఖపట్నం కెజిహెచ్‌కి తరలిస్తున్నారు. మమ్మల్ని వైద్యాధికారులు కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు జోక్యం చేసుకొని. గ్రామానికి రోడ్డు సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాము' అంటూ లోసింగి గ్రామ పెద్ద మర్రి వెంకట్రావు, గ్రామస్తులు కోరుతున్నారు.

**సౌకర్యాలు కల్పించండి -:** లోసింగి గ్రామం చుట్టుపక్కల చలి సింగం పెదగరువు పాత లోసింగిలో సుమారు 1500 మంది జనాభా కొండ శిఖరం పై జీవిస్తున్నారు. రవాణా సౌకర్యం లేదు. గర్భిణీ అయినా, అనారోగ్యం వచ్చిన డోలీ మోత తప్ప ఏం మార్గం లేదు. సామాజిక సాధికారత కాదు కనీస సౌకర్యాలు కల్పించాలి అని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే. గోవిందరావు డిమాండ్ చేయడం జరిగింది.

# రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోంది



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించని జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, పశు సంవర్ధక శాఖ, చిన్న నీటి పారుదల, ప్రకృతి వ్యవసాయం, సెరీకల్చర్, మత్స్యశాఖల జరుగుతున్న సాగు విధానం, రైతులకు అందిస్తున్న వ్యవసాయ పథకాలు, రాయితీలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వలన రైతులకు పంట నష్టం జరిగిందని రైతులకు పంట నష్ట పరిహారం అందించడానికి అధికారులు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎంతో కష్టపడి రైతులకు రాజ్మా విత్తనాలు పంపిణీ చేయడం జరిగిందని, ప్రకృతి సహకరించక పంట నష్టం జరిగిందని అన్నారు.రైతులకు పంట నష్ట పరిహారం, రైతు భరోసా, పీ. ఎం. కిసాన్ ప్రోత్సాహకాలు అందించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని స్పష్టం చేసారు. ఇ-క్రాప్ బుకింగ్ పక్కాగా చేయాలని చెప్పారు. రాగులకు అందిస్తున్న మద్దతు ధరపై ఆరా తీసారు. కిలోకు రూ.38.46 పైసలు మద్దతరపై రైతు భరోసా కేంద్రాలలో ప్రచార బోర్డులను ఏర్పాటు చేయాలని చెప్పారు. రైతులు రైతు భరోసా, బ్యాంకు రుణాల వివరాలు తెలుసుకోవడానికి బ్యాంకులకు వెళ్లాలని అన్నారు.

జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షురాలు ఎం. సరస్వతి మాట్లాడుతూ గిరిజన రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ ఉపకరణాల వివరాలను రైతు భరోసా కేంద్రాలలో ప్రచురించాలని సూచించారు.

కాఫీ రైతులకు మిరియాల నర్సరీల పెంపకంపై శిక్షణ అందించాలని చెప్పారు. మాక్స్ సంస్థకు కాఫీ పళ్లను సరఫరా చేస్తున్న రైతులకు సకాలంలో చెల్లింపులు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్.నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి పి.రమేష్ కుమార్ రావు, పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు నరసింహులు, ఎపి ఎంఐ పి పి డి రహీమ్, డి ఆర్ డి ఏ పిడి, వి. మురళి, పౌర సరఫరాల డి. ఎం. బి.గణేష్, ఎపి సీడ్స్ డి. ఎం. నాగ సాయి, మండల వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

## అకస్మాత్తుగా ఎంపీ జీవీఎల్ పక్కన ప్రత్యక్షమైన లోకల్ బాయ్ నాని

నష్టం కలిగించేలా పోలీసులు వ్యవహరించాని.. 20 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని హై కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు నాని.

యూ ట్యూబ్‌లో లోకల్ బాయ్ నానిగా గుర్తింపు పొందాడు నాని. సముద్రంపై వేటకు వెళ్లి.. వలకు పడిన చేపల దృశ్యాలను.. యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేస్తాడు. ప్రమాదం జరిగిన వెంటనే లోకల్ బాయ్ నాని ఈ ప్రమాద దృశ్యాలను షూట్ చేసి తన యూ ట్యూబ్ ఛానల్‌లో అప్‌లోడ్ చేశాడు. అసలు ఈ ప్రమాదం ఎలా జరిగిందో, ఎవరు కారకులో తెలియడం లేదని నాని ఆ వీడియోలో చెప్పాడు. అయితే ప్రమాద సమయంలో తాను అక్కడ లేనని నాని చెబుతున్నాడు.

"ఫిషింగ్ హర్బర్ ఘటనలో నా తప్పు లేదు. ఘటన జరిగిన సమయంలో నేను అక్కడ లేను. రాత్రి 11 తర్వాత ప్రమాదంపై సమాచారం అందింది. ఫోన్ వచ్చిన వెంటనే బయల్దేరి వెళ్లాను. ప్రమాదంపై ప్రభుత్వానికి సమాచారం అందించేందుకే.. ఘటన జరుగుతున్నప్పుడు నేను వీడియో తీశాను. వీడియో తీసిన తర్వాత సహాయక చర్యల్లో పాల్గొన్నాను" అని నాని తెలిపాడు.

హార్బర్ ప్రమాదంపై రెవెన్యూ, ఫైర్ సర్వీస్, ఫిషరీస్, ఫోరెన్సిక్, పోలీస్ అధికారుల కమిటీ విచారణ చేస్తుంది. ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంగా %ఖీ×=% నమోదు చేశారు వన్ టౌన్ పోలీసులు. అటు అనుమానిత యువకులను ప్రశ్నిస్తున్నారు. టెక్నికల్ డేటా ఏనాలాసిస్ చేస్తున్న పోలీసులు, డంప్ కాల్స్ పై దృష్టి పెట్టారు.. ఘటన జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో ఉన్న వారి వివరాలు సేకరించే పనిలో ఉన్నారు పోలీసులు. ప్రమాదంపై లోతుగా విచారిస్తున్నారు పోలీసులు.

మరోవైపు ఈ సంఘటనతో విశాఖ ఫిషింగ్ హార్బర్ సెక్యూరిటీలో డొల్లతనం బయటపడింది. సీసీ కెమెరాలు పనిచేయట్లేదని పోలీసులు గుర్తించారు. భద్రతా లోపాల గురించి ఎన్నిసార్లు మొత్తుకున్నా అధికారులు పట్టించుకోవట్లేదని మత్స్యకార సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో సెక్యూరిటీని పెంచాలని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదంటూ మత్స్యకారులు వాపోతున్నారు. హార్బర్‌లో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేస్తే పరిస్థితి మెరుగ్గా ఉంటుందని చెప్పినా పట్టించుకోవడం లేదని అంటున్నారు. ఫిషింగ్ హార్బర్‌లోకి ఎవరు వస్తున్నారో, ఎవరు వెళ్తున్నారో తెలియదంటున్నారు వాళ్లు.

## బీచ్ క్లీనింగ్ యంత్రాలతో సముద్ర ప్రాంతాన్ని మరింత పరిశుభ్రపరచండి

అందంగా తీర్చిదిద్దాలని కమిషనర్ పలు సూచనలు చేశారు. పాండురంగపురం కోకో హెరినా-1 ఎదురుగా యూజిడీ ట్రీట్మెంట్ ప్లాంట్ నుండి ఎక్కువగా దుర్వాసన వస్తుందని, అలాగే కోకో హీరీనా-1, సాగర్ నగర్, పలు బీచ్ ప్రాంతాలలో కాలువల ద్వారా పారే మురుగునీరును అరికట్టేలా చర్యలు చేపడుతూ పూర్తి బాధ్యతలను తీసుకోవాలని పర్యవేక్షక ఇంజనీరు కె వి ఎన్ రవి ని , యూజిడీ ట్రీట్మెంట్ ప్లాంట్ సమీపంలో సువాసన వెదజల్లే అరోమా మొక్కలను నాటించాలని డిడిహెచ్ దామోదరావును ఆదేశించారు. సాగర్ నగర్ కోకో హెరీనా-7 వద్ద కంటైనర్ టాయిలెట్లను వినియోగంలోనికి తీసుకురావాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ ను ఆదేశించారు. తెన్నేటి పార్క్, వైయస్సార్ వ్యూ పాయింట్ సముద్ర తీరం వద్ద వ్యర్థాలు అధికంగా ఉండడానికి గమనించి ప్రతిరోజు వ్యర్థాలు లేకుండా శుభ్రపరచే చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి ని ఆదేశించారు. వైయస్సార్ వ్యూ పాయింట్ వద్ద ఫుట్పాత్ పనులు త్వరతగతిన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. భీమిలి సీతారామరాజు పార్కు జంక్షన్ లో నున్న పార్క్‌కు మరమ్మతులు చేపట్టి, అకర్షణీయంగా తీర్చిదిద్ది వాటర్ ఫౌంటైన్ ను ఏర్పాటు చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ శ్యాంసన్ రాజు ను ఆదేశించారు.

ఈ పర్యటనలో జివిఎంసి పర్యవేక్షక ఇంజనీర్ కృష్ణారావు, సత్యనారాయణ రాజు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శాస్త్రి, జోనల్ కమిషనర్లు రాము, కనకమహాలక్ష్మి, విజయలక్ష్మి, పామ్ టెక్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై సీఐడీ నెక్స్ట్ స్టెప్- హైకోర్టు కీలక ఆదేశాలు..!

ధర్మాసనం ఆదేశించింది.

అప్పటి వరకు అరెస్ట్ చేయవద్దని ఉన్న మధ్యంతర ఉత్తర్వులు కొనసాగిస్తూ నిర్ణయం వెలువరించింది. మరోవైపు మద్యం కేసులో ఇప్పటికే చంద్రబాబు, ప్రభుత్వం వాదనలు పూర్తి అయ్యాయి. ఈ కేసులో సోమవారం కోర్టు సమయం ముగిసే లోపు రిటర్న్ ఆర్గ్యుమెంట్స్ కోర్టుకు సమర్పించాల్సి ఉంటుంది. ఈ కేసుకు సంబంధించి కూడా వెంటనే తీర్పు వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొత్తానికి చంద్రబాబు ముందస్తు బెయిల్ కోసం పెండింగ్‌లో ఉన్న కేసులపై హైకోర్టులో స్పష్టత వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే స్కిల్ కేసులో ఏపీ హైకోర్టు చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది.

ఈ నెల 30న ఏసీబీ కోర్టు ముందు హాజరు కావాలని ఆదేశించింది. ఇప్పుడు చంద్రబాబు తో సహా పార్టీ నేతలు సుప్రీంలో స్కిల్ క్వాష్ పిటీషన్ తీర్పు పైన ఆసక్తిగా చూస్తున్నారు. 17ఏ పైన సుప్రీం తీర్పు సానుకూలంగా వస్తే రాజకీయంగా తమది పై చేయి అవుతుందని టీడీపీ భావిస్తోంది. ఇక, ఎన్నికల సమయంలో ఈ కేసుల వ్యవహారం ఎలాంటి టర్న్ తీసుకుంటుందనే ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ నెల 30వ తేదీ వరకు సీఐడీ చంద్రబాబు కేసుల విషయంలో తదుపరి చర్యలు వద్దని చెప్పటంతో ఇది ఊరటనిచ్చే అంశంగా మారుతోంది.

## ఐదు రాష్ట్రాల్లోనూ అధికారంలోకి బీజేపీ

ఎలాంటి కారణం లేకుండా టైలర్ కన్హయ్య లాల్‌ను హత్య చేసేంత స్థాయిలో శాంతిభద్రతలు క్షీణించాయని ధ్వజమెత్తారు.

బీజేపీకి ఏ రాష్ట్రంలోనూ నాయకత్వ సంక్షోభం లేదన్న ఆయన.. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించడం లేదన్నారు. ప్రతి రాష్ట్రంలో పార్టీ, ప్రభుత్వానికి ఖచ్చితమైన ప్రణాళిక ఉంది. ఎన్నికలు పూర్తయిన తర్వాత సీఎం పేరును ఖరారు చేస్తామన్నారు. ఎన్నికల తర్వాత నాయకుడిని ఎన్నుకోవడంలో బీజేపీకి ఎలాంటి సమస్య ఉండదన్నారు. అందరి అభిప్రాయాల మేరకే ముఖ్యమంత్రిని ఎంపిక చేస్తామన్నారు. అయితే తెలంగాణలో మాత్రం ముందస్తుగా బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిగా ప్రకటించి, ఎన్నికలకు వెళ్తున్నామని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు.

రాజస్థాన్‌లో అధికారంలోకి రావడం ఖాయమన్న రాజ్‌నాథ్ సింగ్, మూడింట రెండు వంతుల మెజారిటీని సాధిస్తామన్నారు. వసుంధర రాజే బలమైన నాయకురాలన్న ఆయన, రాజస్థాన్‌లో గెలుపు కోసం పూర్తి అంకితభావంతో ఎన్నికలలో నిమగ్నమై ఉన్నారన్నారు. అటు మధ్యప్రదేశ్‌లోనూ మరోసారి ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కూడా మేమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామనే నమ్మకంతో ఉన్నామన్నారు. తెలంగాణ ఏర్పాటులో బీజేపీ కీలక పాత్ర పోషించిందని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నామన్నారు.

ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డారు రాజ్‌నాథ్ సింగ్. విశ్వగురుగా పేరు తెచ్చుకున్న ప్రధాని మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. రాహుల్ గాంధీ అహంకారంతో కూడిన మాటలు మాట్లడుతున్నారని, ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే జనం అసహ్యించుకుంటున్నారన్నారు.

రాజౌరి దాడిపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటు స్పందించారు. పాకిస్థాన్ చేష్టలు మానుకోవాలని హితవు పలికారు. లేదంటే కశ్మీర్‌లోని ఆర్మీ ధీటుగా స్పందించాల్సి వస్తుందని హెచ్చరించారు. కాశ్మీర్‌లో ఇటీవల దాడులు పెరుగుతున్న నేపథ్యంలో హమాస్, లష్కరే ఐక్యమయ్యే అవకాశాలను కొట్టిపారేయలేమన్నారు. పీఓకేపై దాడి చేయాల్సిన అవసరం లేదని, పీవోకే తనంతట తానుగా భారత్‌లో చేరే దిశగా అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు. ఇజ్రాయెల్‌తో ఉగ్రవాదంపై పోరులో భారత్ పూర్తిగా నిలుస్తుందన్న రాజ్‌నాథ్ సింగ్.. కానీ అమాయకుల ప్రాణాలు మాత్రం పోకూడదన్నారు.

## పెండింగ్ ఓటర్లపై ప్రత్యేక దృష్టి

పూర్తిచేస్తామని తెలిపారు. వీటితో పాటు కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం చేశామని, వీటిలో పెండింగ్ లేకుండా ఉండేందుకు చర్యలు మరింత వేగవంతం చేసినట్లు చెప్పారు. పెండింగ్ కళాశాలల్లో ప్రత్యేక డ్రైవ్ల నిర్వహించి ఓటర్ల నమోదు ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు చెప్పారు. అర్హులైన అందరికీ ఎపిక్ కార్డులను పోస్టల్ ద్వారా పంపించామని చెప్పారు. రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులకు నాణ్యమైన పరిష్కారం చూపుతున్నామని చెప్పారు. మరో వారం రోజుల్లో అన్ని రకాల పెండింగ్ పనులను పూర్తి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. 18,19సం॥ల మధ్య వయసు గల యువత ఓటర్లుగా నమోదు చేసుకొనుటకు ఈ.ఆర్.ఓలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు.

ఈ సమావేశంలో విశాఖ పట్టణం, భీమిలి రెవిన్యూ డివిజనల్ అధికారులు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, ప్రత్యేక ఉప కలెక్టర్లు, ఈఆర్వోలు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

శనివారం 25-11-2023

# గౌరవం

'మనకి ఏ గౌరవం దక్కినా, దానికన్నా ఒక మెట్టు పైనే మనమెప్పుడూ ఉండాలి' అనేవారు డా.మంగళంపల్లి బాలమురళీ కృష్ణ గారు. ఆయన విషయంలో అది సుసాధ్యమయింది. నిజంగానే ఆయనలోని ప్రతిభను వెతుక్కుంటూ వచ్చాయి అవకాశాలు...అవార్డులు..అన్నీ.

ఉదాహరణకు, ఆకాశవాణిలో కళాకారులకు ఆడిషన్ బోర్డు వారిచ్చేటువంటి అత్యున్నత శ్రేణి- టాప్ గ్రేడ్ అంటే..ఆ గ్రేడ్ ను అందుకోవాలంటే ముందు బి, తరువాత బి హై, ఆపై ఏ...ఈ మెట్లన్నీ ఎక్కిన తరువాత, దరఖాస్తు చేసుకుంటే..అర్హులైనవారికి టాప్ గ్రేడ్ లభిస్తుంది. అయితే.. బాలమురళీ గారు ఏకంగా... కర్ణాటక గాత్రం, లలిత సంగీతం, భక్తి సంగీతం, స్వరకర్త, వయొలిన్, వయోలా, మృదంగం, కంజిరా, నాటకాలు, గీత రచన..మొదలైన విభాగాలలో ఆకాశవాణి వారిచే..ఆయన ప్రతిభకు గౌరవ సూచకంగా, ఆడిషన్ లేకుండానే, టాప్ గ్రేడ్ పొందారంటే..అంతకు మించిన గుర్తింపు ఏముంటుంది?

ఆయనకు జన్మనిచ్చిన పట్టాభిరామయ్య, సూర్యకాంతం దంపతులకు విద్య నేర్పిన 'గాయక సార్వభౌమ' పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగార్లకు చెందుతుంది ఆ ఖ్యాతి!

బెజవాడలో ఉన్న సమయంలో... ఆయనకు ఇరవై ఏళ్లవయసులోనే.. రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు 'ఉచిత పౌర' హోదా ఇచ్చి గౌరవించింది. అంటే ఆయన ప్రభుత్వానికి ఏవిధమైన పన్నులూ కట్టనవసరంలేదు. బెజవాడలో ఆయన ఇల్లు ఉన్న వీధికి ఆయన పేరు పెట్టారు కార్పొరేషన్ వారు.

ఆయనకోసమే బెజవాడ ఆకాశవాణిలో 'సంగీత ప్రయోక్త' ఉద్యోగం రూపు దిద్దుకుంది. ఆయనను ప్రిన్సిపాల్‌గా చేయడం కోసమే బెజవాడలో సంగీత కళాశాల ఆవిర్భవించింది.

వాగ్గేయకారునిగా 500పైగా వర్ణాలు, కృతులు, తిల్లానాలు, రాగమాలికలు, భజనలు, జావళీలు, లలిత గీతాలు మొదలైన రచనలు చేశారు. 16 ఏళ్లకే 72 మేళకర్త రాగాలలో కృతులు రచించారు. 'జ్ఞాన పీఠ' విశ్వనాథ సత్యనారాయణ, విద్వాన్ కాశీ కృష్ణాచార్యులు బాలమురళిగారి కృతులను పరిశీలించి, 'అపర త్యాగరాజు'గా ఆయనను కొనియాడారు. 'భారత రత్న' శ్రీమతి లతా మంగేష్కర్, 'నేను మీ అభిమానిని' అన్నారు మురళీగారి పాటవిని, చిన్నతనంలోనే!

త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు తిరువయ్యూరులో ఆయన సారథ్యంలో, అత్యంత వైభవంగా అనేక సంవత్సరాలు జరిగాయి. అసంఖ్యాక సంగీత సభలలో ఉచిత ప్రదర్శనలిచ్చి, వాటి మనుగడకు సహకరించారాయన! 'ఆయన పాటకచేరీలకే కాదు- మాటకచేరీలకూ' అభిమానులు కోకొల్లలు! ఎంతోమంది వర్ధమాన కళాకారులకు చేయూతనిచ్చిన సంస్కారి ఆయన! 'మురళీరవళి' సంస్థను చెన్నైలో స్థాపించి, తద్వారా ఎంతో సంగీత సేవ చేశారు.

'నగుమోము గనలేని' వంటి త్యాగయ్య కృతులు, 'పలుకే బంగారమాయెనా' వంటి రామదాసు కీర్తనలు, 'పిబరే రామరసం' వంటి సదాశివబ్రహ్మేంద్ర కీర్తనలు, 'నిజగాదసా యదునందనే' వంటి జయదేవ అష్టపదులు, 'నారాయణతే నమోనమో' వంటి అన్నమయ్య కీర్తనలు, 'కృష్ణం కలయ సఖి' వంటి నారాయణతీర్థ తరంగాలు, 'అలిగితే' వంటి క్షేత్రయ్యపదాలు, 'ఏమిసేతురా లింగా' వంటి తత్వాలు, 'రామరామయనరాదా' వంటి ప్రయాగ రంగదాసు కీర్తనలు... ఒకటేమిటి? ఏవైనా బాలమురళీ గళంలో అమృత తుల్యాలే!

'సునాద వినోదిని రాగంలోని 'దేవావాదిదేవా!' కృతికి సృష్టికర్త నేనైతే, దానికి జీవంపోసింది బాలమురళీ...' అన్నారట 'వాగ్గేయకార భూషణ' మైసూర్ వాసుదేవాచారి గారు స్వయంగా.

సుమారు పది భాషలలో పాటలు పాడారాయన! తెలుగు, సంస్కృత, తమిళ, కన్నడ భాషలలో రచనలూ చేశారు. అత్యధిక ఆడియో ఆల్బమ్‌లను సమర్పించారాయన. ఆయన రచనలను ప్రసిద్ధ నాట్యాచార్యులు నృత్యాంశాలుగా ప్రదర్శిస్తున్నారు. చిన్నతనంలో ఆయన, తన పాటకు తానే వాయులీన, మృదంగ సహకారాలందించి, వెలువరించిన ఒక గ్రామఫోన్ రికార్డ్...సంగీత చరిత్రలో ఎప్పటికీ ఒక రికార్డే!

మూడున్నర స్థాయిలలో అలవోకగా ఆలాపనచేసిన గాన గంధర్వుడాయన! కర్ణాటక సంగీతంలో సాహిత్యానికి సముచిత ప్రాధాన్యత నిచ్చే పాట ఆయనది... 'బాలమురళి పాడేది కర్ణాటక సంగీతం కాదనే' విమర్శకులతో 'అయితే ఇది మురళీ సంగీతం' అని సమాధానమివ్వగలిగిన ధీశాలి ఆయన! 'హంసవినోదిని' వంటి కొత్త రాగాలను వెలుగులోకి తీసుకురావటమేకాక, మూడు, నాలుగు స్వరాల రాగాలను సైతం సృష్టించి, పాడి, మెప్పించగలగటం ఆయనకే సాధ్యమైంది. ఆయన సంగీత, సాహిత్యాలలో చేయని వినూత్న ప్రయోగం లేదు.

అందుకే...ఒక్క 'భారతరత్న' తప్ప, ఆయన అందుకోని అత్యున్నత పురస్కారం లేదు. విశ్వమంతా పర్యటించి, ఇరవై అయిదు వేల వరకూ కచేరీలు నిర్వహించారాయన! భీమ్సేన్ జోషి, జస్రాజ్ గార్లవంటి హిందుస్థానీ గాయకులతోనేకాక, కిషోరీ అమోన్కర్, పర్వీన్ సుల్తానా వంటి విదుషీమణులతోనూ, వివిధ వాద్యకారులతోనూ జుగల్బందీలెన్నో 'న భూతో న భవిష్యతి' అన్నట్లు నిర్వహించారు.

ఎన్నో దేశీయ, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు ఆయనను సత్కరించాయి. వేలాదిమంది ఏకలవ్య శిష్యులున్నారాయనకు!

సినీరంగాన్ని తీసుకుంటే.. 'భక్త ప్రహ్లాద' చిత్రంలో ఆయన నారదుడిగా నటించి, మెప్పించారు. ఆయన పాడిన సినీగీతాలన్నీ సూపర్ హిట్టులే! 'ఏటిలోని కెరటాలు', 'ఆది అనాదియు', 'ఒరునాళ్ పోదుమా', 'సలలిత రాగసుధా', 'మౌనమె నీభాష'... మొదలైనవి వాటిలో కొన్ని. ఆయన సంగీత దర్శకత్వం నెరపిన 'మధ్వాచార్య' కన్నడ చిత్రానికి ఉత్తమ సంగీత దర్శకునిగా జాతీయ అవార్డు లభించింది. ఆయనకు, ఉత్తమ నేపథ్య గాయకునిగా జాతీయ అవార్డు, 'హంసగీతె' అనే కన్నడ చిత్రానికి లభించింది.

మనిషి ఒక జీవితకాలంలో సాధించలేని ఘనకార్యాలెన్నో చేసి, చూపారారాయన! తన ఏడవ ఏటనుండి ఎనభై అయిదవ ఏట వరకూ... అంటే... సుమారు ఎనిమిది దశాబ్దాల పాటు నిర్విరామంగా నాదోపాసనచేసి, సంగీత సామ్రాజ్యానికి మకుటంలేని మహారాజులా భాసిల్లిన 'పద్మవిభూషణ్' మంగళంపల్లి బాలమురళీకృష్ణ గారు, తన జీవితంలో, చివరి ఆరునెలల కాలం అనారోగ్య కారణంగా కచేరీలకు దూరంగా ఉన్నారు. 22-11-2016న భగవత్సాన్నిధ్యాన్ని చేరుకున్నారు.

ప్రభుత్వాలు ఆ మహనీయుని పేర, కలకాలం నిలచి ఉండే సంగీత విశ్వవిద్యాలయాలను స్థాపించాలని, ఏటా వారిని సంస్మరిస్తూ, సంగీత కార్యక్రమాలను నిర్వహించాలని కోరుకుందాం.

# గోకుల్ పార్క్ పరిసరాలను పరిశుభ్రపరచండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాధాకృష్ణ మహోత్సవం సందర్భంగా బీచ్ రోడ్‌లోని గోకుల్ పార్కును పరిశుభ్రపరచాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అధికారులను ఆదేశించారు. నవంబర్ 26 ఆదివారం రాధాకృష్ణ మహోత్సవం సందర్భంగా శుక్రవారం ఆమె గోకుల్ పార్క్ నందున్న కృష్ణ మందిరాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ, నవంబర్ 26 ఆదివారం రాధాకృష్ణ మహోత్సవం సందర్భంగా బీచ్ రోడ్డు నందు గోకుల్ పార్కు పరిసరాలను పరిశుభ్రపరచాలని, భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నందున తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా విద్యుత్ అలంకరణ, పారిశుద్ధ్యం, మొబైల్ టాయిలెట్స్, తాగునీరు మొదలైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొక్కలను నాటి ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ దామోదరావును ఆదేశించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శివప్రసాద్, ఏఎమ్ఓహెచ్ రాజేష్, కార్యనిర్వాహక ఇంజనీర్లు శేఖర్, దిలీప్ ప్రజారోగ్యపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సారధిని మళ్లీ ఆశీర్వదించండి



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** మండల పరిధిలోని పులపర్తి గ్రామంలో శుక్రవారం సర్పంచులు కొండబాబు, రాజాన మహాలక్ష్మి, జెడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి రాము, వైసీపీ రూరల్ పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాధ్‌ల ఆధ్వర్యంలో ఆంధ్రాకు మరలా జగనన్న ముఖ్యమంత్రి కావాలి అనే నినాదంతో వైఎస్ఆర్సిపి జెండాను, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు చేసిన పాదయాత్రలో ప్రతీ ఒక్కరి కష్టాలు చూసి, వాటిని పరిష్కరించేందుకు మ్యానిఫెస్టోలో నవరత్నాల పథకాలకు రూపకల్పన చేసి వాటి ద్వారా రాష్ట్రంలో వివిధ వర్గాల ప్రజలకు ప్రతీ సంవత్సరం ఆర్థిక లబ్ది చేకూర్చారన్నారు. సచివాలయ పరిధిలో ఉన్న లబ్ధిదారులకు 33 పథకాలకు గాను 15,14,70,00 రూపాయలు లబ్ధిదారులకు నేరుగా ఖాతాలోకి జమ చేసారన్నారు. అనంతరం రేగుపాలెం గ్రామ సర్పంచ్ ఆర్. మహా లక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉంటేనే సంక్షేమ కార్యక్రమాలకు, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు అవుతున్నాయని ప్రతిపక్ష నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలను ప్రతీ ఒక్కరూ ఖండించాలని మళ్ళీ ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ సారధి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆశీర్వదించండి అంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన బుక్‌లెట్‌లో లబ్ధిదారులకు అందిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించాలని సచివాలయ కన్వీనర్లకు, గృహ సారధులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అప్పలనాయుడు, ఈఓపీఆర్డి దీపిక, ఎంపిటిసి నూకేశ్వరావు, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు, వాలంటీర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బొద్దపు ఎర్రయ్య దొర



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** యలమంచిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా యలమంచిలి మున్సిపాలిటీ పెదపల్లి గ్రామానికి చెందిన బొద్దపు ఎర్రయ్య దొరను నియమిసూ శుకవారం అగికలుర్ కో-ఆపరేషన్ డిపార్ట్మెంట్ కార్యదర్శి చిరంజీవ్ చౌదరి ఉత్తర్వుల జారీ చేశారు. యలమంచిలి మున్సిపాలిటీకి చెందిన రాజకీయ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ, ప్రస్తుత వైసీపీ పట్టణ అధ్యక్షులుగా బొద్దపు ఎర్రయ్యదొర వ్యవహరిస్తున్నారు.

ఉత్తర్వులు అందుకున్న ఆయన నియోజకవర్గ శాసనసభ్యులు యు.వి. రమణమూర్తి రాజు(కన్నబాబు)కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తున్న తరుణంలో రైతుల సంక్షేమం కోసం 16 పథకాలు అమలు చేస్తున్నారన్నారు. సకాలంలో ఎరువులును అందుబాటులో ఉంచి రైతును రాజు చెయ్యడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు. మార్కెట్ కమిటీ ద్వారా తాను చైర్మన్‌గా ఉండబోయే సంవత్సర కాలం వ్యవసాయాన్ని మరింత బలోపేతం చేస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ పదవి కాలాన్ని సద్వినియోగం చేసుకుంటానన్నారు. వ్యవసాయ కమిటి చైర్మన్‌గా నియమితులైన ఆయనకు ఎంపీపీ బోదెపు గోవింద్, రూరల్ పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాథ్, కౌన్సిలర్లు పిట్టా సత్తి బాబు, కిరణ్, తుంపాల శ్రీను, సుంకర మరినీశ్వరరావు, సోషల్ మీడియా కన్వీనర్ నర్సింహరావు తదితరులు అభినందనలు తెలియజేశారు.

# పేదల పెన్నిధి సీ.యం జగన్ - అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్ : కోమటి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం 87 వార్డు ఎరుకుల వీధి సచివాలయంలి పరిధిలో, వార్డు ఇన్‌చార్జ్ కోమటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటేలి కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి పాల్గొని, పార్టీ జెండాని ఆవిష్కరించారు.

గత నాలుగున్నరేళ్ల వై.యస్.ఆర్.సీ.పీ పాలనలో, ఎరుకుల వీధి సచివాలయం పరిధిలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని సూచించే డిజిటల్ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై. యస్. జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని, అందుకే ప్రజలందరూ మళ్ళీ ఆంధ్రప్రదేశ్‌కీ జగనే ముఖ్యమంత్రిగా రావాలని కోరుకొంటున్నారాని అన్నారు. ఎరుకుల వీధి, సచివాలయం పరిధిలో, డీ.బీ.టి మరియు నాన్ డీ.బీ.టి ద్వారా 21 కోట్ల సంక్షేమం అందజేయడం జరిగిందని అన్నారు. పార్టీ నాయకులు, సచివాలయం కన్వీనర్స్, వాలంటీర్లు, గృహసారథులు ఇంటింటికి తిరుగుతూ, వై.యస్.ఆర్.సీ.పీ పాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని వివరించే బుక్-లెట్లు, కరపత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో జె.సీ.యస్ క్లస్టర్ ఇన్‌చార్జ్ వాడపల్లి రామచంద్ర రాజు, గాజువాక క్లస్టర్-4, మండల అధ్యక్షులు బొడ్డ గోవింద్, ప్రగడ వెణుబాబు, కోమటి రమాదేవి, శీరపు పాపారావు, శీరపు నాగరాజు, కాంద్రేగుల అప్పలనాయుడు, జెర్రిపోతుల ఈశ్వరావు, దుగ్గపు దానప్పలు, ఆడారి శ్రీను, సచివాలయం కన్వీనర్స్ గాలి రమణమ్మ, గాలి రాజు, పాలిశెట్టి శ్రీనివాస్, వియ్యపు నానీ, దేవర తాతరావు, గోలగాని లక్ష్మణ్, సొక్కర రమణ, చొప్ప శ్రీను, కణితి నగేష్, కోన సోమినాయుడు, చేకూరి హరీష్ వర్మ, వారధి సూరిబాబు, గౌతమ్, పసుపులేటి రంగారావు, ఇంజరపు శ్రీను, బొడ్డు సుమంత్, కర్రీ అంజి, కాంద్రేగుల మనోహర్, ఆర్.పీలు, వాలంటీర్లు, గృహ సారథులు, పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'ప్రిస్క్రిప్షన్ లేనిదే మందులు కొనవద్దు' అంటూ ర్యాలీ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కమీషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారి ఆదేశాల మేరకు డా.పి. జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు వరల్డ్ ఏంటి మైక్రోబయల్ వారోత్సవముల సందర్భంగా శుక్రవారం నర్సింగ్ విద్యార్థినులు మరియు కార్యాలయ సిబ్బందితో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం నందు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ సత్యం కూడలి మీదుగా తిరిగి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయానికి చేరుకుంది. డా.పి.జగదీశ్వర రావు ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేనిదే ఎవరూ కూడా ఏంటి బయోటిక్స్ మందులు వాడకూడదని, మైక్రో ఆర్గానిజమ్స్ వల్ల వచ్చే వ్యాధులు (వైరస్, బాక్టీరియా, ఫంగస్) తగ్గడానికి ఏంటి బయోటిక్స్ వాడతారు. ఇవి ఎక్కువ వాడటం వలన శరీరం యొక్క వ్యాధి నిరోధక శక్తి కోల్పోవడం జరుగుతుంది. కనుక డాక్టర్ ప్రిస్క్రిప్షన్ చేసినంతవరకు మాత్రమే పరిమితి మేరకు ఏంటి బయోటిక్స్ వాడవలెనని అందరికి అవగాహన కలుగచేసారు.

ఈ ర్యాలీలో జిల్లా ప్రోగ్రాం అధికారులు, డా॥ బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి బి.నాగేశ్వర రావు, డెమో శశి భూషణం, NHM-DPO, డా.జగదీశ్వర ప్రసాద్, DSO, సయ్యద్ బేగం, హెల్త్ ఎడ్యుకేటర్, రవి శంకర్, నాయుడు, బి.నాగభూషణం MPHEO, నర్సింగ్ విద్యార్థినులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లల భద్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బడి పిల్లల భద్రత విషయంలో జాగ్రత్తగా ఉండాలని, చిన్నపాటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున హెచ్చరించారు. అన్ని పాఠశాలల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలని, సంబంధిత చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక అల్లూరి సీతారామ రాజు విజ్ఞాన కేంద్రంలోని ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన స్కూల్ సేఫ్టీ మేనేజ్మెంట్ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన బడి పిల్లల ఆటో ప్రమాదం తనను తీవ్రంగా కలిచివేసిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకూడదని కోరుకుంటున్నానని అన్నారు. బడికి వచ్చే పిల్లల ప్రయాణ సాధనాలపై ఆయా పాఠశాలల యాజమాన్యాలు తప్పకుండా అవగాహన కలిగి ఉండాలని, వారు ఇంటికి క్షేమంగా చేరుకునే వరకు యాజమాన్యాలే బాధ్యత తీసుకోవాలని సూచించారు. పిల్లల భద్రత విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం వహించినా ఉపేక్షించేదు లేదని, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఒక్క చిన్న ఫిర్యాదు కూడా రాకుండా ఆయా యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలని, అన్ని రకాల నిబంధనలు తు.చ. తప్పకుండా పాటించాలని చెప్పారు. ఈ సమావేశంలో చెప్పిన అన్ని విషయాలను పాఠశాల యాజమన్యాలు ఆచరించాలని, భవిష్యత్తులో తప్పులు జరిగితే గనుక లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

**జిల్లా ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని చర్యలు చేపట్టండి**

రానున్న రోజుల్లో విశాఖపట్టణం జిల్లాకు ప్రాముఖ్యత చాలా పెరుగుతుందని అందరి దృష్టి జిల్లాపై ఉందని, కావున విద్యా సంస్థల నిర్వహణలో, ప్రమాణాలు పాటించటంలో జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠశాలలను నిర్వహించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఎత్తైన భవనాల పిట్ట గోడలను పటిష్టం చేయాలని, కావాలంటే ఎత్తు పెంచాలని చెప్పారు. విద్యుత్ తీగలు, స్విచ్ బోర్డులు పిల్లలకు అందుబాటులో లేకుండా చూసుకోవాలన్నారు. బాలికలపై లైంగిక పరమైన వేధింపులు లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. చైల్డ్ ఫ్రెండ్లీ విధానాలు పాటించాలని, తరచూ అవగాహన శిబిరాలు పెట్టాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులతో కూడా తరచూ అవగాహన శిబిరాలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలల్లో తప్పకుండా డెంగీ కిట్లను అందుబాటులో ఉంచాలని, పాత భవనాలు ఉంటే తక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. దోమలు లేకుండా తరచూ స్ప్రే చేయాలన్నారు. పాఠశాలలను తనిఖీ చేయాలని ఈ సందర్భంగా డీఈవోను ఆదేశించారు.

**వాహన డ్రైవర్ల బ్యాక్ గ్రౌండ్ తెలుసుకోవాలి**

పిల్లల్ని పాఠశాలలకు తీసుకొచ్చే వాహన డ్రైవర్ల బ్యాక్ గ్రౌండ్ తెలుసుకోవాలని, వారి స్థితిగతులను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. వారి అలవాట్లపై దృష్టి సారించాలన్నారు. డ్రైవర్లకు వైద్య పరీక్షలు చేయించాలని, వారి మానసిక, శారీరక ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

**రోడ్డు ప్రమాదాల నివారణలో అందరూ భాగస్వామ్యం కావాలి : డీసీపీ**

రోడ్డు ప్రమాదాల నివారణ కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, అందరూ భాగస్వామ్యం వహించాలని బాధ్యతగా ఉండాలని డీసీపీ కె. శ్రీనివాసరావు సూచించారు. రోడ్డు భద్రతపై, ప్రమాదాల నివారణపై ఆయన పలు సూచనలు చేశారు. ప్రజలందరూ క్రమశిక్షణ, స్వీయ నియంత్రణ పాటించాలని అప్పుడే ప్రమాదాలను నివారించగలమని అభిప్రాయపడ్డారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, ప్రతి ఒక్కరూ జీవితం విలువ తెలుసుకోవాలని హితవు పలికారు. ప్రాణాల విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని, బాధ్యతతో నడుచుకోవాలని సూచించారు. సేవ్ ఆటో సేవ్ చైల్డ్ నినాదం అనుసరించాలని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు తు.చ. తప్పకుండా పాటించాలని, హెల్మెట్ ధరించాలని సూచించారు. పాఠశాలల నిర్వాహకులు తల్లిదండ్రులతో అవగాహన శిబిరాలు నిర్వహించి భద్రతా ప్రమాణాలపై చెప్పాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో, వాహనాల్లో, పాఠశాల కూడళ్లలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.

అనంతరం డీఈవో ఎల్. చంద్రకళ, ఉప రవాణా శాఖ కమిషనర్ రాజ రత్నం, అగ్నిమాపక శాఖ అధికారి రేణుకయ్య, ఏడీసీపీ జి. శ్రీనివాసరావు, ఐసీడీఎస్ ఉప సంచాలకులు వెంకటేశ్వరి, ఏపీసీ డి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ డీఎఫ్ వో సింహాచలం తదితర అధికారులు పలు అంశాలపై మాట్లాడారు. అందరూ బాధ్యతగా ఉంటూ ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

అనంతరం రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ సంబంధిత పోస్టర్లను కలెక్టర్, డీటీసీ, ఇతర అధికారుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.

సమావేశంలో విద్యాశాఖ అధికారులు, ప్రయివేటు పాఠశాలల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ వాణిజ్య వేత్త, సంఘ సేవకులు ముత్యాల వెంకటేశ్వరరావు ఆర్థిక సహాయంతో నడుస్తున్న ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం మరియు రాజా ఆప్టికల్ అండ్ కంటి ఆసుపత్రి అనకాపల్లి వారి సౌజన్యంతో అనకాపల్లి రామచంద్ర థియేటర్ వెనుకానున్న ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో శుక్రవారం ఉచిత కంటి పరీక్షా శిబిరం జరిగింది. ఈ ఉచిత కంటి పరీక్ష శిబిరం కార్యక్రమాన్ని ముత్యాల వెంకటేశ్వరరావు తన తనయుడు సతీష్ (సంజు)తో కలిసి ప్రారంభించారు.

ఈ ఉచిత కంటి పరీక్షా శిబిరంలో 230 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. వారికి అవసరమైన మందులను ఎం.వి.ఆర్. ఆర్థిక సహాయంతో ఉచితముగా అందజేశారు. వీరిలో 43 మందికి కంటి శుక్లాల ఆపరేషన్ చేయాలని గుర్తించి వారిని శంకర్ ఫౌండేషన్, విశాఖపట్నంకు తరలించారు. అనంతరం వీరికి కావలసిన వైద్య సదుపాయాలను అనకాపల్లి రాజా ఆప్టికల్స్ మరియు కంటి ఆసుపత్రిలో అందజేస్తారు.

ఈ సందర్భంగా ముత్యాల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అందులో భాగంగా ప్రజలకు ఎంతో అవసరమైన కళ్ళ పరీక్షలను ఉచితంగా చేస్తామని తెలియజేశారు.

అనకాపల్లి జిల్లా అంతటా ప్రతి ఆదివారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులను ఉచితంగా మా ఎంవీఆర్ ట్రస్ట్ ద్వారా అందజేస్తామని, అనంతరం కంటి శుక్లాల ఆపరేషన్ అవసరం అయిన ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్ చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని శంకర్ ఫౌండేషన్ విశాఖపట్నం మరియు రాజా ఆప్టికల్స్ అండ్ కంటి ఆసుపత్రి అనకాపల్లి వారి సహాయంతో చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంవిఆర్ యువసేన సభ్యులు, సంజు బాబు టీము సభ్యులు, శంకర్ ఫౌండేషన్ ప్రతినిధులు సతీష్, కంటి డాక్టర్ పి.దేవిప్రభాకర్, రాజా ఆప్టికల్స్ అండ్ కంటి ఆస్పత్రి అధినేత పూసర్ల రాజా తదితరులు పాల్గొన్నారు,

# దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక పాఠ్యప్రణాళిక, యాప్‌లతో ట్యాబ్‌లు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** అందరికీ నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర బిసి సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ తెలిపారు.

శుక్రవారం ఉదయం మంత్రి వేణుగోపాల కృష్ణ కాజులూరు మండలంలో జరిపిన పర్యటనలో భాగంగా సమగ్ర శిక్షా విభాగం ఆధ్వర్యంలోని కాజులూరు భవిత కేంద్రంలో చదువుతున్న 8 మంది ప్రత్యేక అవసరాలు కలిగిన మూగ, చెవిటి దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేక పాఠ్య ప్రణాళిక, యాప్‌లతో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన టాబ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, ఆరోగ్యం సమాజ ప్రగతికి ఎంతో అవసరమని, ఈ రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత, కేటాయింపులు ఇస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాడు-నేడు, అమ్మఒడి, విద్యాకానుక, విద్యా దీవెన, వసతి దీవెన, ఆంగ్ల మాధ్యమంలో బోధన, టాబ్‌ల పంపిణీ ఎన్నో కార్యక్రమాల ద్వారా నాణ్యమైన విద్య పేదలందరికీ అందుబాటులోకి వచ్చిందని, రాష్ట్ర విద్యా రంగంలో నవ శకం ఆవిష్కారమైందన్నారు. దివ్యాంగ విద్యార్థులలో నిబిడీకృతమైన ప్రజ్ఞా పాటవాలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని, అందరితో పాటు వారికి కూడా సమాన అవకాశాలు కల్పించాలని మంత్రి కోరారు. భవిత కేంద్రంలో చదువుతున్న పిల్లలకు ట్యాబ్‌ల ద్వారా మరింత మెరుగైన బోధన అందించాలని ఉపాధ్యాయులు, శిక్షకులను ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో జెడ్పిటిసీ సభ్యులు వనుము వెంకట సుబ్బారావు, భవిత కంద్రం ఐఈఆర్పి యం.జె.పి.రెడ్డి, మండల విద్యాశాఖాధికారి పి.జాన్ బాబు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అనకాపల్లిలో ఈనెల 25న జరుగు బీసీ సదస్సును విజయవంతం చేయండి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లిలో ఈనెల 25వ తేదీన సత్య లక్ష్మి గ్రాండ్‌లో జరగనున్న బీసీ సోదరుల సదస్సుకు తెలుగుదేశం పార్టీ తరఫున బీసీ సెల్ సభ్యులందరూ కూడా విధిగా హాజరు కావాలని బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. పార్లమెంటు కార్యాలయంలో జరిగిన సమావేశంలో బీసీ సోదరులకు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గుడాల సత్యనారాయణ మాట్లాడుతూ బీసీల ఓట్లతో రాజ్యాధికారం చేపట్టి బీసీల అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని, బీసీ కుల వృత్తుల చేస్తున్న వారందరికీ దెబ్బతీశారని, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతము అవుతున్నారని సత్యనారాయణ ఆవేదన వ్యక్తపరిచారు. రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కసిరెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ మత్స్యకారులు, గొర్రెల పెంపకం దారులు తమ వృత్తులను వదులుకొనే పరిస్థితులు ఉన్నాయని, గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు ఇచ్చి ఆదుకునే వారని, నేటి వైసీపీ ప్రభుత్వంలో అవన్నీ రద్దు చేసి బీసీ కార్పొరేషన్ నిధులు అన్ని కూడా దారి మళ్లించారని ప్రసాదు మండిపడ్డారు. రాష్ట్ర బీసీ సెల్ ఉపా ధ్యక్షులు గుర్రం నూకరాజు మాట్లాడుతూ బీసీ సబ్ ప్లాన్ నిధులను బీసీలకు ఖర్చు చేయకుండా వారికి ఉపాధి అవకాశాలు కల్పించకుంటా ఆ నిధులను పెత్తందారులకు ఖర్చు చేశారని జగన్ రెడ్డి బీసీ జపం చేస్తూనే వారికి అన్యాయం చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధికారత యాత రాష్ట్ర కార్యదర్శి వనం శ్రీనివాస్, రాష్ట్ర యాదవ సాధికారత కన్వీనర్ సబ్బి శ్రీనివాస్ యాదవ్, ఎస్.వి.రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు

# మూడు నెలల ఉచిత బియ్యాన్ని పంపిణీ చేయాలని దండబాడు గ్రామ తాశీల్దార్ కార్యాలయంలో ధర్నా




**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకువేలీ మండలం సుంకరమెట్ట పంచాయతీ దండబాడు గ్రామంలో మూడు నెలల పాటు 70 కుటుంబాలకు బియ్యం పంపిణీ చేయలేదు. ఆకలితో అలమటిస్తున్న ఆదివాసి గిరిజనులు, ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో తాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. సివిల్ సప్లై సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా పేదల పొట్ట ఎండు తోందని, పేదలకు ప్రతినెల అందవలసిన బియ్యం పక్కదారి మళ్ళడంతో ప్రతి నెల అందరికీ బియ్యం పంపిణీ చేయలేకపోతున్నారు. అరకువేలీ మండలంలో గతంలో మాడగడ పంచాయతీ దానిరంగిని గ్రామసులు ఆందోళన చేస్తే బియ్యం ఇచ్చిన పరిస్థితి ఉంది. ఎం.డి.యు పై చర్యలు తీసుకొని గిరిజనులకు ప్రతినెల బియ్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. తాసిల్దార్, సూపర్డెంట్ స్పందించి అదే రోజు బియ్యం ఇప్పిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో సుంకర మెట్ట సర్పంచ్ గెమ్మెలి చిన్నబాబు, కిండంగి రామారావు, సుబ్బారావు, కె.దేవన్న, (వార్డు మెంబర్) సిహెచ్.చిన్న అంకుల్, పి.మొద్దు, పి. కుమోన్, కె. రాంబాబు రేషన్ లబ్దిదారులు పాల్గొన్నారు.

# సత్యసాయి సేవలు అజరామరం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సర్వమానవాళికి అందించిన సేవలు అజరామరమని పారిశ్రామిక వేత్త కంచిపాటి విశ్వనాథ నాయుడు కొనియాడారు. సుజాత నగర్ సత్యసాయి భక్త బృందం ఆధ్వర్యంలో 98వ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశ్వనాథ్ మాట్లాడుతూ మానవ సేవయే-మాధవ సేవగా భావించి సత్యసాయి బాబా తన సేవా కార్యక్రమాలు కొనసాగించారన్నారు. నేటికి అనేక ప్రాంతాల్లో బాబా సేవలు కొనసాగుతున్నాయన్నారు. సత్యసాయి భక్త బృందం ఆలయ గౌరవ అధ్యక్షుడు, సింహచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఈ ప్రాంతంలో సత్యసాయి పేరిట అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో కూడా సంస్థ సేవలు ఇదే రీతిన కొనసాగాలన్నారు. ఇందుకు అవసరమైన సహయ, సహకారాలు తమ వంతుగా అందిస్తామన్నారు. ఇక్కడి సత్యసాయిబాబా ఆలయం నిర్మాణం వెనుక ఎంతో మంది కృషి ఉందన్నారు. ఈ సందర్భంగా నిరుపేదలకు కుట్టు మిషన్లు, చీరలు అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. వేలాది మంది భక్తులకి అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. సంస్థకు చెందిన 70 మంది నిత్యసేవకులకు విశ్వనాథ నాయుడు ఆర్థిక సహకరంతో నారాయణ పట్టుచీరలు పంపిణీ చేశారు. తెల్లవారు జాము నుంచి నగర సంకీర్తనతో పాటు అనేక పూజాది కార్యక్రమాలు గావించి సత్యసాయి చిత్రపటాలకు మంగళహారతులిచ్చారు. ఈ సందర్భంగా 108 రకాల పిండివంటలను బాబాకు నైవేద్యంగా సమర్పించారు. సంస్థ ట్రస్టు సభ్యులు జ్యోతి, బుజ్జిబాబు, గోపీ, సీతారామ్ తదితరులు ఆయా ఏర్పాట్లు చేశారు.

# సాయిచరణ్ కుటుంబాన్ని పరామర్శించిన టి.ఎస్.ఎన్.ఎఫ్ టీం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** చేపల తిమ్మాపురంలోని హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకున్న యువకుడి కుటుంబాన్ని టీఎస్ఎన్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్ పరామర్శించారు. విజ్ఞాన్ కళాశాల యాజమాన్య నిర్లక్ష్యం కారణంగానే ఇంటర్ విద్యార్థి గుడిసె కాళి సాయిచరణ్ ఆత్మహత్యకు పాల్పడ్డారు.

తనకు తీవ్ర ఆరోగ్య సమస్య ఉందని చెప్పినా కాళాశాల సిబ్బంది పట్టించు కోకపోవడం బాధాకరం అని అన్నారు. సాయి చరణ్ మృతికి కళాశాల యాజ మాన్యమే బాధ్యత వహించాలి, చరణ్ కుటుంబాన్ని ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు.

విద్యావ్యవస్థను వైసీపీ ప్రభుత్వం గాలి కొదిలేయడంతోనే రాష్ట్రంలో ఇటువంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి

ఇకనైనా పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి పెట్ట కుండా ఆరోగ్యంపై కూడా శ్రద్ధపెట్టాలి.

టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంటరీ అధ్య క్షులు ఎస్ రతన్ కాంత్, పార్లమెంటరీ జనరల్ సెక్రెటరీ ప్రీతం, ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ పోరాట సమితి అధ్యక్షులు మద్రివేముల శ్రీనివాస్, టీఎన్ఎస్ఎఫ్ భీమిలి అధ్యక్షులు సుమంత్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్వోపి మీద అవగాహనా సదస్సు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కమీషనర్ అఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారి ఆదేశాల మేరకు డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు మరియు డా.ఎన్.వి.సమత, జిల్లా RBSK ప్రోగ్రాం అధికారి వారి పర్యవేక్షణలో DEIC వారి అధ్వర్యంలో KGH నందు పిల్లల డిపార్టుమెంటులో "రేటినోపతి అఫ్ ప్రీ మెచ్యూరిటి" (ROP) మీద అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు.

తక్కువ బరువు మరియు నెలలు నిండకుండా పుట్టిన చిన్నారులలో కంటి లోపలి పొర సమస్యల (ROP) బారిన పడకుండా కాపాడాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. దీనిలో భాగంగా పుష్పగిరి కంటి ఆసుపత్రి వారు విశాఖపట్నం, అనకాపల్లి, నర్సీపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు DEIC స్టాఫ్ నర్స్ లకు, వైద్యాధికారులకు, PGలకు, (ఆప్తోమెట్రిస్ట్) optometrist లకు SNCU, NICU స్టాఫ్ నర్స్‌లకు మరియు ఇతర స్టాఫ్‌కు అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చారు.

ఈ సదస్సులో ROP అంటే ఏమిటి? ఎటువంటి పిల్లలకి ఈ సమస్య వస్తుంది? ఎప్పుడెప్పుడు స్క్రీనింగ్ పరీక్షలు చేయాలి? ఎటువంటి ట్రీట్మెంట్ చేయవలసి వస్తుంది అన్న వాటి మీద అవగాహన కల్పించారు. ట్రీట్మెంట్ లో భాగంగా ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా లేజర్ మరియు ANTI VEGE ఇంజక్షన్ అవసరమైన చిన్నారులకు ఇవ్వబడుతుంది అని తెలిపారు.

ROP మీద డా.హర్షిత (పుష్పగిరి కంటి ఆసుపత్రి) వారు అవగాహన కల్పించారు. KGH పిడియాట్రిక్ డిపార్టుమెంటు HOD డా॥ ఎం.ఎస్.రాజు, డా॥బి.చక్రవర్తి, డా॥సత్యవాణి ఈ సదస్సులో పాల్గొన్నారు.

# సామాన్యులకు అందుబాటు ధరల్లో వైద్యం అందిస్తాం : తేజ స్పెషాలిటీ క్లినిక్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సామాన్యులకు వైద్యసేవలు మరింత చేరువ చేయాలనే సదుద్దేశంతో ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు తేజ స్పెషాలిటీ క్లినిక్ అధినేతలు డాక్టర్ మళ్ల నవ్య తేజ, డాక్టర్ మళ్ల పూజా దేవిలు తెలిపారు. అక్కయ్యపాలెం 80 ఫీట్ రోడ్ వినాయక ఆలయం దగ్గరలో నూతనంగా ఏర్పాటుచేసిన తేజ స్పెషాలిటీ క్లినిక్‌ను జీవీఎంసీ మేయర్ గొలగాని హరివెంకట కుమారి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. లీడర్ దినపత్రిక ఎడిటర్ వీవీ రమణమూర్తి, కార్పొరేటర్‌లు పెద్దిశెట్టి ఉషశ్రీ, బాణాల శ్రీనివాసరావు, గీతం మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ జె.లక్షణ్, డాక్టర్ కేశవరావులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ మళ్ల నవ్య తేజ, డాక్టర్ మళ్ల పూజా దేవిలను అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ గొలగాని మాట్లాడుతూ పేదలకు అందుబాటులో వైద్య సేవలందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన తేజ స్పెషాలిటీ క్లినిక్ సేవలను స్థానికులందరూ వినియోగించుకోవాలని కోరారు. డాక్టర్ మళ్ల నవ్య తేజ మాట్లాడుతూ గతంలో ఎయిమ్స్‌లో రెండు సంవత్సరాలు జనరల్ సర్జరీలో విధులు నిర్వర్తించానని, స్థానికులకు అందుబాటులో వైద్య సేవలందిచాలనే లక్ష్యంతో క్లినిక్ ప్రారంభించినట్లు తెలిపారు. తమ క్లినిక్‌లో నామమాత్రపు ఫీజుతో అన్ని వైద్యసేవలను అందిస్తామని తెలిపారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు కూడా అతితక్కువ ఫీజుతో చేయిస్తామని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని డాక్టర్ మళ్ల నవ్య తేజ, డాక్టర్ మళ్ల పూజా దేవిలను అభినందించారు.



## అయ్యప్ప స్వామి అంబలం పూజలో ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) తనయుడు సతీష్ బాబుతో కలిసి అయ్యప్ప స్వామి వారి విగ్రహానికి అభిషేకం





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** హరిహరసుతుడు, అనాథ రక్షకుడు అయిన అయ్యప్ప స్వామి వారు అందరికీ ఆరాధ్యుడిని ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వర రావు పేర్కొన్నారు. జిల్లాలోని ఎలమంచిలి నియోజకవర్గ పరిధి అచ్యుతాపురం మండలానికి చెందిన జగన్నాధపురం గ్రామంలో గురు స్వామి చిట్టి శివశంకర్, పైలా రాంబాబు స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి వారి భారీ అంబలం పూజ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముత్యాల వెంకటేశ్వరరావు, తన తనయుడు సతీష్‌తో హాజరయ్యారు. స్థానిక శివాలయం చైర్మన్ ముత్తుర్తి బ్రహ్మాజీతో పాటు సేనాపతి మైనర్ బాబుల ఆహ్వానం మేరకు ఎం.వి.ఆర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనయుడు సతీష్ బాబుతో కలిసి ఎంవిఆర్ అయ్యప్ప స్వామివారి విగ్రహానికి పలు రకాల పండ్లరసాలు, పంచ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. ధగధగా మెరిసే కాంతులతో అయ్యప్పస్వామి వారి మండపం ముందు సుమారు 1000 మంది మాలాధారులైన అయ్యప్ప స్వాముల మధ్య కడురమ్యంగా ఈ భారీ అంబలం పూజను ఎంవిఆర్ సమక్షంలో నిర్వహించారు. అనంతరం ఎంవిఆర్‌కు, అతని కుమారుడు సతీష్‌బాబుకు గజ మాలవేసి దుశ్శాలువ కప్పి జ్ఞాపికను అందించి స్వాములందరూ సన్మానం చేశారు. అనంతరం స్వాములతో పాటు స్థానికులకు పంచామృతం పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, చుట్టు పక్కల గ్రామ ప్రజలు, ఎం. వి. ఆర్. యువసేన సభ్యులు, సంజు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల నమోదుకు కొత్తవారిపై దృష్టి కేంద్రీకరించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కొత్తగా ఓటు హక్కు వచ్చిన 18, 19 సం౹౹ల యువ ఓటర్లు తప్పక నమోదయ్యేలా బిఎల్‌ఓలు, బిఎల్‌ఏలు దృష్టి పెట్టేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి కోరారు. కలెక్టర్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పేదలు, నిరక్షరాస్యులు ఉన్న ప్రాంతాలలో వారి కుటుంబంలో కొత్తగా ఓటు హక్కు వయసు వచ్చిన పిల్లలను గుర్తించి వారి ఓటు నమోద య్యేలా చూడాలన్నారు. జంక్ క్యారెక్టర్లు ఉన్న గృహాలలో ఓటర్ల పరిశీలన దాదాపు పూర్తయిందని చెప్పారు. మాడుగుల, ఎలమంచిలి నియోజక ఉన్నాయని తెలిపారు. ఈనెల 15వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఫారం 6,7,8ల ద్వారా 8,814 క్లైములు స్వీకరించినట్లు చెప్పారు.

21వ తేదీ వరకు క్లైములు అబ్జెక్షన్స్ 36,521 పెండింగ్ ఉన్నాయన్నారు. ఓట్ల దిద్దుబాటుకు 11, 098 ఫారంలు సేకరించి ఈఆర్వో నెట్‌లో 9,807 ఓట్లను చేర్చడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పి.రామకృష్ణ (వైసిపి) బి.శ్రీనివాసరావు (టిడిపి) పి. నాగేశ్వరరావు (బిజెపి) కే.హరినాథ బాబు (ఆమ్ ఆద్మీ) డి. సంతోష్ (కాంగ్రెస్) ఎస్.వి.వి. రామచంద్రరావు (బిఎస్పి) పి.శంకరరావు (సిపిఎం), ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ లక్ష్మీదేవి, డిటి రవి కుమార్, ఎస్.ఏ. తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం


## జిల్లా స్త్రీ శిశు అభివృద్ధి అధికారి కే.అనంతలక్ష్మి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి నర్సీపట్నం, అనకాపల్లి డివిజన్లలో గల ఐసిడిఎస్ ప్రాజెక్టులలో ఏర్పడిన అంగన్వాడీ కార్యకర్త, మినీ అంగన్వాడీ కార్యకర్త, సహాయకురాలు ఉద్యోగాలకు ఎస్సీ, ఎస్.టి అభ్యర్థులు లేనందున ఖాళీలను ఓసి తో భర్తీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా స్త్రీ, శిశు అభివృద్ధి అధికారి కే.అనంతలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి డివిజన్లో కార్యకర్త పోస్టులు 3, ఆయాలు 37, మినీ కార్యకర్త 8, మొత్తం 48 పోస్టులు ఉన్నాయని చెప్పారు. నర్సీపట్నం డివిజన్లో కార్యకర్త పోస్టులు ఆరు, ఆయాలు 17, మినీ కార్యకర్త ఒకటి, మొత్తం 24 పోస్టులు ఉన్నాయన్నారు.

ఈ ఏడాది జూలై 1 నాటికి 21 సం౹౹లు నిండి 35సం౹౹లు పూర్తి కాని వయస్సు కలిగి 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని వివరిం చారు. అర్హతలు, ప్రాధాన్యతలు కలిగి స్థానిక గ్రామ నివాసులైన వివాహిత స్త్రీ అభ్యర్థినులు అర్హులని చెప్పారు. ఈనెల 24 తేదీ నుండి డిసెంబరు 4వ తేది సాయంత్రం 5-00 గం౹౹ల లోగా సంబంధిత శిశు అభివృద్ధి పథకపు అధికారి, ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాల యమునకు నేరుగా గాని/ రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా గాని కార్యాలయ పని దినములలో మాత్రమే అందజేయా లని చెప్పారు. కావున అర్హతలు, ఆసక్తిగల స్త్రీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలసిందిగా ఆమె కోరారు.

# సంపూర్ణ కార్తీక మహాపురాణం

## (నిత్య పారాయణం)



**పన్నెండవరోజు పారాయణము**

**చతుర్వింశాధ్యాయము**

**అత్రి మహాముని చెబుతున్నాడు:** అగస్త్యా! కార్తీకమాస శుక్ల ద్వాదశిని 'హరిభోధిని! అంటారు. ఆ ఒక్క పర్వతిథీ వ్రతాచరణం చేస్తే అన్నీ తీర్థాలలోనూ స్నానం చేసినా అన్ని విధాలైన యజ్ఞాలనూ ఆచరించినా కలిగే పుణ్యం ప్రాప్తిస్తుంది. విష్ణువు పట్లా, ఏకాదశి పట్లా భక్తిని కలిగిస్తుంది. సూర్యచంద్ర గ్రహణ పర్వాల కంటే గొప్పదీ, ఏకాదశి కంటే వందరెట్లు మహిమాన్వితమైనదీ అయిన ఈ ద్వాదశినాడు ఏ పుణ్యం చేసినా, పాపం చేసినా అది కోటిరెట్లుగా పరిణమిస్తుంది. అంటే ఈ ద్వాదశి నాడు ఒకరికి అన్నదానం చేసినా కోటి మందికి అన్నదానం చేసిన పుణ్యమూ, ఒక్క మెతుకు దొంగిలించినా - కోటి మెతుకులు దొంగిలించిన పాపమూ కలుగుతాయి. ఒక వేళ ఏ రోజుకైనా ద్వాదశీ ఘడియలు తక్కువగా వున్న పక్షంలో ఆ స్వల్ప సమయమైనా సరే పారణకు ఉపయోగించాలే గాని, ద్వాదశి దాటిన తరువాత పారణం పనికి రాదు. పుణ్యాన్ని కోరే వారెవరైనా సరే ఏ నియమాన్నయినా అతిక్రమించ వచ్చును గాని - ద్వాదశీ పారణను మాత్రం విసర్జించకూడదు. ఏకాదశీ తిథినాడు ఉపవాసం వుండి, మరునాడు ద్వాదశీ తిథి దాటి పోకుండా పారణ చేయాలి. తద్వారా కలిగే శ్రేయస్సుని శేషశాయి చెప్పాలేగాని శేషుడు కూడా చెప్పలేడు. ఇందుకు అంబరీషుని కథే ఉదాహరణ.

**అంబరీషోపాఖ్యానము**

ద్వాదశీవ్రతాచరణ తత్పరుడూ, పరమ భాగవతోత్తముడూ అయిన అంబరీషుడనే మహారాజు - ఒకానొక కార్తీకశుద్ధ ఏకాదశినాడు ఉపవసించి, మరునాడు ద్వాదశి ఘడియలు స్వల్పంగా వున్న కారణంగా, తిథి దాటకుండానే పారణ చేయాలను కున్నాడు. అదే సమయానికి దూర్వాసమహర్షి వచ్చి అనాటి అతిథ్యములో తనకు కూడా భోజనమును పెట్టవలసినదిగా కోరాడు. అంబరీషుడు ఆయనను ద్వాదశీపారణకు ఆహ్వానించాడు. తక్షణమే దుర్వాసుడు స్నానాద్యనుష్ఠానార్థం నదికి వెళ్లాడు. అలా వెళ్లిన ఋషి ఎంత సేపటికీ మళ్లీ రాకపోవడంతో అంబరీషుడు ఆత్రుత పడ్డాడు. ఆ రోజున ద్వాదశి ఘడియలు స్వల్పంగా వున్నాయి. కాలాతిక్రమణం కూడా కాకుండా పారణ చేసి తీరాల్సి వుంది. అతిథి వచ్చేవరకూ ఆగడం గృహస్థ ధర్మం. దానిని వదలలేడు. ద్వాదశి దాటకుండా పారణ చేయడం ఈ వ్రతస్థ ధర్మం. దీనిని వదులకోలేడు. అదీగాక

**శ్లో ౹ హరిభక్తి పరిత్యాగో ద్వాదశీత్యాగతో భవేత్**
**యతో2నుపోషితో భూయా త్పృత్వాసమ్య గుపోషణం**
**పూర్వం ద్వాదశ సంఖ్యాకే పురుషో హరివాసరే**
**పాపముల్లంఘనేపాపాత్ నైవయుజ్యం మనీషిణా ॥**

'ద్వాదశీ వ్రతాన్ని ఉల్లంఘించిన వాడు, విష్ణుభక్తిని విసర్జించినవాడవుతారు. ఏకాదశినాడు ఉపవాసం చేయకపోతే ఎంత పాపం కలుగుతుందో, ద్వాదశినాడు పారణ చేయకపోతే అంతకు రెట్టింపు పాపం కలుగుతుంది. అంతే కాదు ఒక్క ద్వాదశీ పారణాతిక్రమణ వల్ల, అనాటి వ్రతఫలంతో బాటు గానే, అతః పూర్వం చేసిన పన్నెండు ద్వాదశీ పారణల మహాపుణ్యం కూడా హరించుకుపోతుంది. జన్మజన్మాంతర పుణ్య బలం క్షీణిస్తుంది. అన్నింటికన్నా ముఖ్యంగా ద్వాదశ్యతిక్రమణము వలన విష్ణు విరోధ భీతి ఏర్పడుతుంది. అందువల్లే ప్రాణావసానమయినా సరే, ద్వాదశీపారణ చేయడమే కర్తవ్యం. తద్వారా సంక్రమించే బ్రాహ్మణశాపం వల్ల కల్పాంత దుఃఖమే కలుగును గాక! దూర్వాసాగమనానంతరం కన్నా, ద్వాదశీ తిరోగమనాత్పూర్వమే పారణ చేసి హరిభక్తిని నిలుపుకున్నట్లయితే- కలగబోయే కష్టాలను ఆ కమలనాభుడే కడతేరుస్తాడు. ఇలా తన మనస్సులో ఒక నిర్ణయానికి వచ్చీ కూడా, ధర్మవర్తనుడైన ఆ అంబరీషుడు, ద్వాదశీ పారణార్థం తనను పరివేష్టించి వున్న వేదవిదులకు తన ధర్మసందేహాన్ని తెలియజేశాడు.

**అంబరీషుని మనోవ్యథ:** అంబరీషుని సమస్యను వినిన వేదస్వరూపులైన ఆ విప్రులు, క్షణాల మీద శ్రుతి స్మృతి శాస్త్ర పురాణదులన్నిటినీ మననం చేసుకుని "మహారాజా! సర్వేశ్వరుడైన ఆ భగవంతుడు సమస్త జీవులయందునా జఠరాగ్ని రూపంలో ప్రక్షిప్తమై వుంటున్నాడు. ఆ జఠరాగ్ని, ప్రాణవాయువుచేత ప్రజల్వింప చేయబడటం వలననే జీవులకు ఆకలి కలుగుతోంది. దానినే తాపమే క్షుత్పిపాసా బాధగా చెప్పబడుతూ వుంది కాబట్టి, యుక్తాహారం చేత ఆ అగ్నిని పూజించి శాంతింప చేయడమే జీవలక్షణం. జీవులచే స్వీకరించబడే భక్ష్య, భోజ్య, చోష్య, లేహ్యరూప అన్నాదులను వారిలోని అగ్ని మాత్రమే భుజిస్తున్నాడు. జీవులందరిలోనూ వున్న జఠరాగ్ని జగన్నాథ స్వరూపం కనుకనే -

**శ్లో ౹ అథ శ్వపాకం శూద్రం వాస్వన్య సద్మాగతం శుభం**
**అతిక్రమ్య న భుం జీత గృహమే ధ్యతిథి, నిజమ్ ॥**

తన ఇంటికి వచ్చిన వాడు శూద్రుడైనా - ఛండాలుడైనా సరే, ఆ అతిథిని వదిలి గృహస్థ భోజనం చెయ్యగూడదు. ఆటు వంటి స్థితిలో బ్రాహ్మణుడే అతిథిగా వస్తే అతనిని విసర్జించడం అధమాధమమని వేరే చెప్పనక్కరలేదు గదా! పైగా తననే స్వయంగా పిలువబడిన బ్రాహ్మణుని కంటే ముందుగా తానే భోజనం చేయడం బ్రాహ్మణావమానమే అవుతుంది. భూవరా! భూసురావమానం వలన ఆయుష్షు, ఐశ్వర్యం, కీర్తి, ధర్మం నశించిపోతాయి. మనస్సంకల్పాలు సైతం తిరోహితాలై పోతాయి. బ్రాహ్మణుడు సర్వదేవతా స్వరూపుడుగా చెప్పబడి వుండటం వలన, బ్రాహ్మణావమానం సర్వదేవతలనూ అవమానించడంతో సమానమవుతుంది. జాతి మాత్రం చేతనే బ్రాహ్మణుడు దేవతాతుల్యుడై వుండగా కేవలం జన్మవలననేగాక, జ్ఞానం వలనా, తపో మహిమ వలనా, శుద్ధరుద్ర స్వరూపుడుగా కీర్తించబడే దూర్వాసుని వంటి ఋషిని భోజనానికి పిలిచి, ఆయన కంటే ముందే పారణ చేయడం ధర్మమని చెప్పడం సాధ్యం కాదు. కోపిష్ఠి అయిన ఆ ఋషి శపిస్తాడనే భయాన్ని ప్రక్కకు నెట్టి చూసినా -

**శ్లో॥ వయం న నిశ్చయం క్యాపిగచ్ఛామో నరపుంగవ**
**తథాపి ప్రథమం విప్రా ద్భోజనం నప్రకీర్తితమ్ ౹**

బ్రాహ్మణాతిథి కంటె ముందుగా భుజించటం కీర్తికర్తమైనది మాత్రం కాదు. ధరణీపాలా! ద్వాదశీపారణా పరిత్యాగం వలన, తత్పూర్వ దినమైన ఏకాదశ్యుపవాసానికి భంగం కలుగుతుంది. ఆ ఏకాదశీ వ్రతభంగానికి ప్రాయశ్చిత్తమనేదే లేదు. ఇట్లు - బ్రాహ్మణాతిథిని అతిక్రమించడం వలన కలిగే విప్రపరాభవానికి కూడా విరుగుడు లేదు. రెండూ సమతూకంలోనే వున్నాయి.

**చతుర్వింశోధ్యాయ స్సమాప్తః (ఇరువది నాలుగవ అధ్యాయము)**

**పంచవింశాధ్యాయము**

**విప్రుల ధర్మబోధ**

'అంబరీషా! పురాకర్మానుసారియై నీకిప్పుడు రెండు ప్రక్కల నుంచీ కంఠపాశరజ్జువులా ఈ ధర్మ సంకటం ప్రాప్తించింది. దుర్వాసుడు వచ్చేవరకూ ఆగాలో, లేదా - ద్వాదశీ ఘడియలు దాటకుండా పారణ చేయాలో ఏది నిశ్చయించి చెప్పడానికి -

**శ్లో॥ స్వ బుద్ధ్యాతు సమాలోక్య కురుత్వం తవ నిశ్చయం ॥**

మేము అశక్తులమై పోతూన్నాం కాబట్టి 'ఆత్మబుద్ధి స్సుఖంచైవ' అనే సూత్రం వలన భారం భగవంతుడి మీద పెట్టి నీ బుద్ధికి తోచిన దానిని నువ్వాచరించు' అన్నారు. బ్రాహ్మణులు. ఆ మాటలు వినగానే అంబరీషుడు. 'ఓ బ్రాహ్మణులారా! బ్రాహ్మణ శాపం కన్నా విష్ణుభక్తిని విడిచి పెట్టడమే ఎక్కువ కష్టంగా భావిస్తున్నాను. అని అనుకోగానే పూజాస్థానంలో వున్న యంత్రాన్ని ఆవహించి జగదేక శరణ్యమూ, జగదేక భీకరమూ అయిన సుదర్శన చక్రము రివ్వున దూర్వాసుని వంకగా కదిలింది. అచేతనాలైన పూజిత సంజ్ఞలలోంచి జడమైన విష్ణుచక్రం, దివ్యకాంతి ప్రభాశోభితమై తన వంకగా కదలి రావడాన్ని చూడగానే - దూర్వాసుడు త్రుళ్ళిపడ్డాడు. ఆ చక్రానికి చిక్కగూడదని - భూచక్రమంతా గూడా క్షణాల మీద పరిభ్రమించాడు. అయినా 'సుదర్శనం' అతగాడిని తరుముతూనే వుంది. భీతావహుడైన ఆ దూర్వాసుడు వశిష్ఠాది బ్రహ్మర్షులనీ, ఇంద్రాది అష్టదిక్పాలకులనీ, చిట్టచివరికి శివ- బ్రహ్మలనీ గూడా శరణుకోరాడు. కాని, అతని వెనకనే విహ్వాల మహాగ్ని జ్వాలాయుతంగా వస్తూన్న విష్ణుచక్రాన్ని చూసి ఎవరికి వారే తప్పుకున్నారే తప్ప విడిచి, తెగించి ఎవరూ అభయాన్నీయలేదు. పంచవింశోధ్యాయ స్సమాప్తః (ఇరువది ఐదవ అధ్యాయము)

**షడ్వింశాధ్యాయము**

ఈ విధంగా ప్రాణభీతుడైన దూర్వాసుడు సంభవిత లోకాలన్ని సంచరించి, చిట్టచివరగా- చక్రపాణియైన విష్ణువులోకాన్ని చేరాడు. 'హే బ్రాహ్మణప్రియా! మాధవా! మధుసూదనా! కోటి సూర్యులతో సమానమైన కాంతిని వేడిని కలిగిన నీ సుదర్శన చక్రం నన్ను చంపడానికై వస్తూ వుంది. బ్రాహ్మణ పాద ముద్రా సుశోభిత మనోరస్కుడవైన నువ్వే నన్నీ ఆపద నుంచి కాపాడాలి' అని ఘోషిస్తూ- సర్వేశ్వరుడైన ఆ శ్రీహరినే శరణు కోరాడు. విలాసంగా నవ్వాడు విష్ణువు. 'దూర్వాసా! ప్రపంచానికి నేను దైవాన్నయినా నాకు మాత్రం బ్రాహ్మణులే దైవాలు. కాని, నువ్వు సద్బ్రాహ్మణుడవూ, రుద్రాంశ సంభూతుడవూ అయి ఉండి కూడా - అంబరీషుణ్ణి అకారణముగా శపించావు. పారణకు వస్తానని చెప్పి, స్నానార్థమై వెళ్లిన నువ్వు - సకాలానికి చేరుకోలేదు అలస్యంగా రాదలుచుకున్న వాడివి నీ కోసం ఎదురు చూడకుండా, ద్వాదశీ ఘడియలు గతించి పోకుండా పారణ చేయడానికి అనుమతినైనా ఈయలేదు. ద్వాదశి దాటిపోవడానికి కొన్ని క్షణాలు మాత్రమే వ్యవధి వున్న సమయంలో- వ్రతభంగానికి భయపడి మంచినీళ్లను తీసుకున్నాడే గాని ఆకలితోనో - నిన్నవమానించాలనో కాదు. 'అనాహారేపి యచ్ఛస్తం శుద్ధ్యర్థం వర్ణినాం సదా' - నిషిద్ధాహారులకు కూడా, జలపానము దోషము కాదని శాస్త్రాలు చెబుతూండగా, అదేమంత తప్పని నువ్వు శపించాల్సి వచ్చింది? ఆత్రేయా! నువ్వెంత కటువుగా మాట్లాడినా కూడా అతగాడు నిన్ను వినయపూర్వకంగా శాంతించుమనీ వేడుకున్నాడే గాని, కోపగించుకోలేదు గదా! అయినా సరే, ముముక్షువైన అతగాడిని నువ్వు - పది దుర్భర జన్మలను పొందాలని శపించావు. నా భక్తులను రక్షించు కోవడం కోసం నీ శాపాన్నీ నిమిషంలో త్రిప్పి వేయగలను. కాని, బ్రాహ్మణ వాక్యము వట్టిపోయిందనే లోకాపవాదము. నీకు కలగకుండా ఉండడం కోసం ఆ భక్తుని హృదయములో చేరి, నీ శాపాన్ని సవినయంగా స్వీకరించిన వాడినీ, నీ శాపాన్ని అంగీకరిస్తూ 'గృహామి' అన్నవాడినీ నేనేగాని, ఆ అంబరీషుడు మాత్రం కాదు. అతనికి నీవిచ్చిన శాపం సంగతే తెలియదు. ఋషిప్రభూ! నీ శాపం ప్రకారంగానే రీ కల్పాంతాన దుష్టుడైన శంఖాసురుణ్ణి సంహరించేందుకూ, శిష్యుడైన మనువు నుద్ధరించేందుకూ మహామత్స్యంగా అవతరిస్తాను. దేవదానవులు క్షీర సాగరాన్ని మధించే వేళ, మందరగిరిని మూపున ధరించడానికి కుదురుగా వుండేందుకుగాను కూర్మావతారుడ (తాబేలు) నవుతాను. భూమిని ఉద్ధరించేందుకూ, హిరణ్యాక్షుణ్ణి చంపేందుకూ, వరాహాన్నవుతాను. హిరణ్యకశిపుణ్ణి సంహరించడం కోసం వికృతాననం గల 'నరసింహ' రూపావతార ధారుడినవుతాను. సర్వదేవతా సంరక్షణ కోసం ధర్మబలుడైనా కూడా దానవుడు గనుక 'బలి' అనే వాడిని శిక్షించేందుకు వామనుడనవుతాను.

త్రేతాయుగమున జమదగ్నికి కుమారుడిగా పుట్టి సాయుధ బ్రాహ్మణుడనై దుర్మదులైన రాజులను దుళ్లగొడతాను. రావణ సంహారార్థమై ఆత్మజ్ఞాన శూన్యుడైన అంటే నేనే భగవంతుడనే దానిని మర్చిపోయిన మాయామానుష విగ్రహుడైన దశరథ రామునిగా అవతరిస్తాను. ద్వాపరంలో జ్ఞానినీ, బలవంతుడను అయి ఉండీ కూడా రాజ్యాధికారం లేకుండా ఉన్న రాజు (బల రాముడు)కు తమ్ముడిగా, కృష్ణునిగా జన్మిస్తాను. కలియుగారంభాన పాపమోహము కొరకు పాషండమత ప్రచారకుడనై బుద్ధుడనే పేరున పుడతాను. ఆ యుగాంతాన శత్రుఘాతుకుడైన బ్రాహ్మణునిగా ప్రభావిస్తాను, దూర్వాసా! నా ఈ దశావతారాలను ఆయా అవతారాలలోని లీలలనూ ఎవరు విన్నా, చదివినా తెలుసుకున్నా- వారి పాపాలు పటాపంచలవుతాయి.

**శ్లో॥ ధర్మానానా విధా వేదే విస్తృతా వరజన్మనాం**
**దేశకాల వయోవస్థా వర్ణాశ్రమ విభాగశః ॥**

దేశ, కాల, వయో అవస్థలను బట్టి వర్ణాశ్రమాలను అనుసరించి 'ధర్మము' అనేక విధాలుగా వేదముచే ప్రవచింపబడి ఉంది. అటువంటి వివిధ విధి ధర్మాలలోనూ కూడా 'ఏకాదశి' నాడు ఉపవాసం. ద్వాదశి దాటకుండా పారణం అనేవి విశ్వజనీనంగా భాసిస్తున్నాయి. అటు వంటి వైదిక ధర్మాచరణమును చేసినందుకు గాను నువ్వా అంబరీషుణ్ణి శపించింది చాలక, తిరిగి మరో ఘోరశాపమును ఇవ్వబోయావు. బ్రాహ్మణుడవైన నీ వాక్యాన్ని సత్యము చేయడమూ భక్తుడైన ఆ రాజును కాపాడుకోవడమూ రెండూ నా బాధ్యతలే గనక పునః శపించబోయే నిన్ను నివారించడానికే నా చక్రాన్ని నియమించాను.

**(ఇరువది నాలుగు - ఇరువది ఐదు- ఇరువది ఆరు అధ్యాయములు)**

**పన్నెండవ (ద్వాదశి) నాటి పారాయణము సమాప్తము**

## శ్రీ క్షేత్రంలో గజలక్ష్మికి పంచామృత అభిషేకాలు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ భారతీయ తత్త్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గజలక్ష్మికి పంచామృత అభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు గావించారు. వేదమంత్రాల నడుమ దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తంగా గజలక్ష్మికి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈనెల 25న అనకాపల్లిలో పురందేశ్వరి పర్యటన

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి శనివారం అనకాపల్లిలో పర్యటించనున్నారు. 'ఉదయం 9 గంటలకి అనకాపల్లి బైపాస్ నుండి బైక్ ర్యాలీగా బయలుదేరి కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించబడిన డిస్కో హౌస్లలను పరిశీలించిన అనంతరం అనకాపల్లి బెల్లం మార్కెట్ ఎదురుగా ఉన్న పెంటకోట కన్వెన్షన్ హాల్లో పార్టీ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశానికి జిల్లా పార్టీ కుటుంబ సభ్యులు అందరూ తప్పక హాజరు కాగలరని కోరుచున్నాము' అంటూ పార్టీవర్గాలు ప్రజలకు ఆహ్వానాన్ని పలికారు.

## శ్రీ నూకంబిక ఆలయం హుండీ ఆదాయం 23 లక్షల 96 వేల 658 రూపాయలు



అనకాపల్లి( విశాఖ సమాచారం): ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయం హుండీ ద్వారా 23 లక్షల 96 వేల, 658 రూపాయలు ఆదాయం లభించింది అని ఆలయ కమిటీ వెల్లడించింది. సెప్టెంబర్ 17 నుండి నవంబర్ 24 వరకు 68 రోజులకి ఈ ఆదాయం లభించినట్టు చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, సహాయ కమీషనర్, ఈ.ఓ బండారు ప్రసాద్ తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్‌తో పాటు, జిల్లా దేవదాయ, ధర్మదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఎం. శ్రీధర్, ధర్మకర్తల పర్యవేక్షణలో అమ్మవారి హుండీ లెక్కింపు జరిగింది.

లెక్కింపులో నగదు రూపంలో 23,96,658 రూపాయలు, 30 గ్రాముల బంగారం, వెండి 1కేజీ 200 గ్రాములు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు బుద్ధ నర్సింగరాజు, పీలా లక్ష్మి శ్రీనివాసరావు, ఆడారి ఉమా శ్రీనివాసరావు, కొండూరి రవీంద్రనాథ్, గొల్లవిల్లి నర్సింగరావు, పాము అనురాధ సన్నిబాబు, కంటపల్లి శోభారాణి వెంకటరావు, మళ్ళవరపు ఈశ్వర్రావు, అర్చకులు యానమండ్ర శ్రీనివాసరావు, మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతులకు కరువు సహాయక చర్యలు చేపట్టాలి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో నెలకొన్న కరువును జాతీయ విపత్తుగా ప్రకటించి తక్షణం రైతులను, ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం కరువు సహాయక చర్యలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ వెంకటరావు వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్న ఎక్కడ కరువు లేదని జగన్ రెడ్డి ప్రభుత్వం కళ్ళు మూసుకోవడం తగదని, రాష్ట్రంలో పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు ఆయా పంటలను బట్టి ఎకరాకు 25వేల నుండి 50 వేల నష్టపరిహారాన్ని చెల్లించాలని వైసీపీ ప్రభుత్వాన్ని నిలదీశారు. విశాఖ, అనకాపల్లి ఉమ్మడి జిల్లాలో సెప్టెంబర్ నెలలో ఖరీఫ్ ముగుస్తుందని, అక్టోబర్ నాటికి సర్వే చేసి పంట నష్టాన్ని అంచనా వేసి నవంబర్ నాటికి సహాయక చర్యలు చేపట్టవలసి ఉన్నా రాష్ట్ర ప్రభుత్వానికి నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించిందని జిల్లాలో ఎక్కడ కూడా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోలేదని వెంకటరావు ఘాటుగా విమర్శించారు. కేంద్రం పెట్టిన ప్రతి సవరణ బిల్లును ఉదాహరణకి విద్యుత్తు సవరణ బిల్లును తెస్తే ఏమాత్రం జగన్ రెడ్డి ఆలోచించకుండా రాష్ట్రంలో వినియోగదారులపై అదనపు భారం మోపి ప్రజలు నడ్డి విరుస్తున్నారని, అదానీ ప్రయోజనాల కోసం విద్యుత్ చార్జీలు భారీగా పెంచారని 200 రూపాయలు బిల్లు ఉన్న సామాన్యుడికి 500 రూపాయలు బిల్లు వస్తుందని ఇదే కాకుండా విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించి రైతు మెడలకు ఉరితాళ్ళు తగిలిస్తుందని, జగన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రానికి రావలసిన నిధులు విషయంలో కేంద్రాన్ని నిలదీయలేక సాగిల పడిందని వెంకటరావు విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రాన్ని నిలదీయకపోవడం సరి అయింది కాదని జగన్ రెడ్డి బంధు వర్గానికి జగన్ రెడ్డికి స్వప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని దివాలా తీయించారని వెంకటరావు మండిపడ్డారు. ఇప్పటికైనా జగన్ రెడ్డి ప్రభుత్వం



కళ్ళు తెరిచి కేంద్ర బృందాలను రాష్ట్రానికి రప్పించి కరువు పరిస్థితులను అంచనా వేయించి తక్షణం సహాయక చర్యలు ఆర్థిక సహాయం ప్రకటించాలని, ఇప్పటికే కరువు పరిస్థితులు తీవ్రతను తట్టుకోలేక ఇతర ప్రాంతాలకు ఇప్పటివరకు అనకాపల్లి జిల్లాలో 10,800 మంది వ్యవసాయ కూలీలు వలస పోయారని వెంకటరావు ఆవేదన వ్యక్తపరిచారు. తాడేపల్లి ప్యాలెస్‌లో తనకు తాను కరువు లేదని అంతా బాగుందని నమ్మ పలకడం తగదని ఇప్పటికైనా ముఖ్యమంత్రి కి చిత్తశుద్ధి ఉంటే క్షేత్రస్థాయిలోకి వచ్చి పోలీసులు సహకారంతో కరువు అంచనా వేయడానికి రావలసిందిగా జగన్ రెడ్డికి వెంకటరావు సవాల్ విసిరారు. విలేకరుల సమావేశంలో కాంద్రేగుల సత్యనారాయణ వేగి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.


## సచివాలయం సిబ్బంది సమయానికి హాజరు కాకపోతే జీతాలు కట్



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** సచివాలయం సిబ్బంది సమయానికి సచివాలయాలకు హాజరు కాకపోతే జీతాలు కట్ చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ నుండి ఎంపిడిఓలు, ఉపాధి హామీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉపాధి హామీ పనులు, సచివాలయం సిబ్బంది హాజరు, జనన ధృవీకరణపత్రాలు జారీ, ఆధార్ శిబిరాలు నిర్వహణ, ఆస్తిపన్నులు సేకరణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పంచాయతీ అధికారి, డిఎల్‌డిఓలు, గ్రామ సచివాలయాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రతీ మండలంలోను రోజుకి ఐదు వేల మందికి ఉపాధి పనులు కల్పించాలని సూచించారు. ఉపాధి కూలీల ఆధార్ సీడింగ్, ఆధార్ అథెంటికేషన్ చేయాలని స్పష్టం చేసారు. ఉపాధి పనులు లక్ష్యాలు సాధించని ఎపి ఓల పని మెరుగు పడాలని, ఉపాధి పనులు కల్పనలో అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించనని హెచ్చరించారు. నీటి సంరక్షణ, భూ సార సంరక్షణ పనులు చేయాలని చెప్పారు. ఫారం పాండ్స్, కాలువల పనులు గుర్తించి ఉపాధిపనులు చేయాలని పేర్కొన్నారు. తొలగించిన ఉపాధి హామీ కార్డులను పునరుద్ధరించాలని ఆదేశించారు. వి ఆర్ ఓలు సక్రమంగా విధులకు హాజరు కాకపోయినా, క్షేత్ర స్థాయి పర్యటనలో లేకపోయినా జీతాలు నిలుపుదల చేయాలని చెప్పారు. ఎనర్జీ అసిస్టెంట్లు విధిగా సచివాలయాలకు హాజరు కావాలని స్పష్టం చేసారు.

వీడియో కాన్ఫరెన్స్ జిల్లా పంచాయితీ అధికారి కొండలరావు, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్. కుమార్, డి ఎల్ డి ఓ శాంత కుమారి, ఉపాధి హామీ డిబిటి మేనేజర్ నరేష్, ఉపాధిహామీ ఎపిడి జె.గిరిబాబు, జి ఎన్ డబ్ల్యూ ఎస్ జిల్లా కో ఆర్డినేటర్ సునీల్, 22 మండలాల ఎంపిడి ఓలు, ఎపి ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఎండో వానో తేల్చే అల్పపీడనం




ప్రస్తుతం గల్ఫ్ ఆఫ్ థాయ్ సముద్రంలో వున్న అల్పపీడనం ఒక వేళ మన వైపుగా రావాలంటే కనీసం డిసెంబర్ 3 వరకూ టైం పడుతుంది. ఒకవేళ అది బంగ్లాదేశ్‌కు వెళ్ళినట్లు అయితే మరీ మంచిది. ఏతావాతా ఏమిటంటే ఈ రోజు నుంచి ఉత్తరాంధ్ర & మధ్య ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో వర్షాలు తగ్గుముఖం పట్టాయి. మిగిలిన జిల్లాల్లో కూడా రేపటి నుంచి తగ్గుముఖం పడతాయి. కాబట్టి రైతులు వారి పండిన పంటలను కోసుకోవాలి అంటే నేటి నుంచి డిసెంబర్ 3 వరకూ అనుకూలమే. ఒక వేళ వాయుగుండం బంగ్లాదేశ్ వైపుగా మారితే మరింత ఎండలు డిసెంబర్ మొదటి వారంలో కాసే అవకాశం కూడా ఉంది. మీడియాలో రైతులను కన్ఫ్యూజన్‌కు గురి చేసే వార్తలు చాలా వస్తున్నాయి. ఏ విధమైన డౌట్ ఉన్నా తనకు ఫోన్ చెయ్యవచ్చు అని అన్నారు. ఈ నెల 25 నుంచి కొన్ని వర్షాలు గుజరాత్, మహారాష్ట్రలో పెరిగే అవకాశం ఉంది. కాబట్టి పశ్చిమ, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఈ నెల 26,27,28 తారీఖులలో కొన్ని వర్షాలు వచ్చే అవకాశం కనబడుతోంది.

## గంజాయి తోటలపై మెరుపు దాడులు-రెండు రోజుల్లో 64 ఎకరాల పంట ధ్వంసం!



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అల్లూరి జిల్లా ఏజెన్సీలో గంజాయి నియంత్రణపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఆపరేషన్ పరివర్తన కార్యక్రమాన్ని విస్తృతం చేశారు. గిరిజనుల్లో గంజాయి అనర్థాలపై అవగాహన కల్పిస్తూనే ఇంకా మారుమూల ప్రాంతాల్లో ఎక్కడైనా గంజాయి తోటలు ఉంటే స్థానికుల సహకారంతో వాటిని ధ్వంసం చేస్తున్నారు. రెండు రోజుల్లో పాడేరు ఏజెన్సీలో 64 ఎకరాల్లో గంజాయి తోటలను ధ్వంసం చేశారు. ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు, అల్లూరి జిలా పాడేరు ఏజెన్సీలో ఇంకా మారుమూల ప్రాంతంలో గంజాయి సాగు అవుతున్నట్టు పోలీసులకు సమాచారం అందుతుంది. ఇప్పటికే ఏజెన్సీలో చాలావరకు సాగును కంట్రోల్ చేసిన పోలీసులు పూర్తిగా నియంత్రణలోకి తెచ్చేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇన్ఫర్మేషన్ వ్యవస్థను బలోపేతం చేసుకుని గంజాయి తోటలపై ఆరాతీస్తున్నారు.

**నాలుగు నెలలు**

అల్లూరి జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా ఆదేశాలతో ఆపరేషన్ పరివర్తనలో భాగంగా నవంబర్ నుండి ఫిబ్రవరి వరకు అల్లూరు ఏజెన్సీలో గంజాయి తోటలపైనే ప్రత్యేకంగా దృష్టి సారించారు. మారుమూల ప్రాంతాల్లో సాగుతున్న గంజాయిని నిర్వీర్యం చేస్తున్నారు. తాజాగా రెండు రోజుల్లో 64 ఎకరాల్లో గంజాయి తోటలను పోలీసులు ధ్వంసం చేశారు. జీ. మాడుగుల మండలంలో 9 ఎకరాలు, పెదబయలులో 22 ఎకరాలు, ముంచింగి పుట్టులో 33 ఎకరాల్లో గంజాయి సాగు జరుగుతున్నట్టు గుర్తించారు. గిరిజనుల్లో ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. అల్లూరి ఏజెన్సీలో తగ్గుముఖం పట్టిందని, ఏజెన్సీని అనుకుని ఉన్న ఒరిస్సాలోనే గంజాయి సాగు ఎక్కువగా ఉందని, దాన్ని కూడా అడ్డుకట్ట వేసే విధంగా చర్యలు తీసుకునేందుకు ప్రతిరోజు రెగ్యులర్గా వాహన తనిఖీలు చేస్తున్నామన్నారు పోలీసులు . రెండు రోజుల లో 64ఎకరాల్లో గంజాయి తోటలో ధ్వంసం చేసిన పోలీసులు కొంతమంది పై కేసులు పెట్టారు.

**ఏఓబిలో గిరిజనులు స్వచ్ఛందంగా**

ఏవోబిలో గంజాయి సాగుపై స్పెషల్ ఆపరేషన్ చేస్తున్నారు పోలీసులు. ఆపరేషన్ పరివర్తన లో భాగంగా 25సెంట్లలో గంజాయి తోటల ధ్వంసం చేశారు. రాళ్ల గెడ్డ జి నేరేడుపల్లి గ్రామాల ఒడిస్సా సరిహద్దులో గంజాయి సాగు జరుగుతున్నట్టు సీలేరు పోలీసులకు సమాచారం అందింది. దింతో అక్కడకు వెళ్లిన పోలీసులు గంజాయి పంట సాగు వద్దంటూ రైతుల్లో పోలీస్ అవగాహన కల్పించ్చారు. స్వచ్ఛందంగా గంజాయి పంటను పోలీసుల సమక్షంలో రాళ్లగడ్డ గ్రామస్తులు ముందుకు వచ్చారని అన్నారు జీకే విధి సిఐ అశోక్ కుమార్ గంజాయి సాగుకు దూరంగా ఉండాలని గిరిజనులకు పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. చాలామంది ఇప్పటికే ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపారు. పోలీసులు అవగాహన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ గంజాయి వద్దని సూచించినప్పటికీ ఆయా కార్యకలాపాల్లో పాల్గొంటే వారిపై కేసులు పెడతామని హెచ్చరిస్తున్నారు పోలీసులు.

## రైళ్ల రద్దు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉత్తర మధ్య రైల్వేలోని ఆగ్రా డివిజన్‌లోని పాల్వాల్-మథుర సెక్షన్‌పై పూర్తి యార్డ్ పునర్నిర్మాణం కోసం మధుర స్టేషన్‌లో ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా ఈ క్రింది రైళ్లు రద్దు చేయబడ్డాయి.

1. రైలు నెం. 12803 విశాఖపట్నం - హజ్రత్ నిజాముద్దీన్ స్వర్ణ జయంతి ఎక్స్‌ప్రెస్ విశాఖపట్నం నుండి 08.01.2024, 12.01.2024, 15.01.2024, 19.01.2024, 202.42 మరియు 20.42 తేదీల్లో రద్దు చేయబడుతుంది.

2. రైలు నెం. 12804 హజ్రత్ నిజాముద్దీన్ - విశాఖపట్నం స్వర్ణ జయంతి ఎక్స్‌ప్రెస్ హజ్రత్ నిజాముద్దీన్ నుండి 10.01.2024, 14.01.2024, 17.01.2024, 21.01.2024, 21.01.2021, 2024.2040 మరియు 32.40న రద్దవుతుంది.

3. రైలు నెం. 12807 విశాఖపట్నం - హజ్రత్ నిజాముద్దీన్ సమతా ఎక్స్‌ప్రెస్ విశాఖపట్నం నుండి 09.01.2024, 10.01.2024, 11.01.2024, 13.01.2024, 14.01.2024, 14.01.20241,20241,202401,01 తేదీలలో విశాఖపట్నం నుండి బయలుదేరుతుంది. 18.01.2024, 20.01. 2024, 21.01.2024, 23.01.2024, 24.01.2024, 25.01.2024, 27.01.2024, 28.01.2024, 30.01.2024, 30.20.420. 20.420. 024 మరియు 04.02.2024 రద్దు చేయబడుతుంది.

4. రైలు నం. 12808 హజ్రత్ నిజాముద్దీన్ - విశాఖపట్నం సమతా ఎక్స్‌ప్రెస్ హజ్రత్ నిజాముద్దీన్ నుండి 11.01.2024, 12.01.2024, 13.01.2024, 15.01.2024, 16.01.2024, 16.01.01.280240121.01 24, 20.01.2024, 22.01 .2024, 23.01.2024, 25.01.2024, 26.01.2024, 27.01.2024, 29.01.2024, 30.01.2024, 01.02.2024, 02.42, 02.420. 02.420 2024 మరియు 06.02.2024 రద్దు చేయబడతాయి.

5. రైలు నం. 20807 విశాఖపట్నం - అమృత్‌సర్ హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్ విశాఖపట్నం నుండి 19.01.2024, 20.01.2024, 23.01.2024, 26.01.2024, 27.01.2024, 20.01.2024, 20.01.2021, 20.01.2021, 20.01.2021 తేదీల్లో బయలుదేరుతుంది. 3.02.2024 రద్దు చేయబడుతుంది.

6. రైలు నెం. 20808 అమృత్‌సర్ - విశాఖపట్నం హిరాకుడ్ ఎక్స్‌ప్రెస్ 21.01.2024, 24.01.2024, 27.01.2024, 28.01.2024, 31.01.2024, 31.01.2024, 24.02.020.240.20.20 తేదీల్లో అమృత్‌సర్‌లో బయలుదేరుతుంది. .02.2024 రద్దు చేయబడుతుంది.

## పిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

ప్రైవేటు పాఠశాలల యాజమాన్యానికి సూచనలిస్తున్న ట్రాఫిక్ ఎస్సై ఈశ్వరరావు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** పిల్లల భద్రతపై శ్రద్ధ పెట్టాలని ట్రాఫిక్ ఎస్ ఐ ఈశ్వరరావు సూచించారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు పాఠశాల పిల్లల భద్రతకై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ఇతర గ్రామాల నుంచి పిల్లలను తీసుకొని వచ్చే వాహనాల కండిషన్ ను ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలని ఆదేశించారు. వాహనాల డ్రైవర్లపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల యాజమానులు, ట్రాఫిక్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



## 16వ వార్డులో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే...'



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ తూర్పు నియోజకవర్గం, 16వ వార్డు హెచ్.బి.కోలని, రజకవీధి వద్ద 20186108 సచివాలయంకి సంబందించి ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త, పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి సత్యనారాయణ మరియు APIIC డైరక్టర్, తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు విచ్చేసారు.

అతిథులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలకు చేసిన మేలును వివరంగా చెప్పడం జరిగినది. 2024 ఎనికల్లో తూర్పు నియోజకవర్గంలో విజయం సాధించేలా ప్రతీ ఒక్కరు కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అధికారులు, కన్వీనర్లు, బి.ఎల్.ఎలు, వాలింటర్లు, గృహసారథులు, ఆర్.పి లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అహ్మదాబాద్ - ముంబయి బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్‌లో కీలక మైలు రాయి



దిల్లీ: అహ్మదాబాద్-ముంబయి బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్‌లో కీలక ప్రక్రియ పూర్తైందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. దీనికి సంబంధించిన వీడియోను ఆయన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. "బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్‌లో పురోగతి 251.40 కి.మీ మేర పిల్లర్లు, 103.24 కి.మీ మేర ఎలివేటెడ్ సూపర్ స్ట్రక్చర్ నిర్మాణం" అని వీడియోను ట్వీట్ చేశారు. ఇందులో బాక్స్ గిర్డర్లు, సెగ్మెంటల్ గిర్డర్లు నిర్మాణం పూర్తైంది.

ఈ ప్రాజెక్ట్‌ను జాతీయ హై-స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ పర్యవేక్షిస్తుంది. "గుజరాత్‌లో వల్సాద్, నవ్‌సారి జిల్లాల్లోని ఆరు నదులపై వంతెనల నిర్మాణం పూర్తి అయింది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి తొలి గిర్డర్ నిర్మాణం 2021 నవంబరు 25న ప్రారంభమైంది. దీన్ని ఆరు నెలల్లో పూర్తి చేశాం. ఫుల్ స్పాన్ లాంచింగ్ విధానంతో 100 కి.మీ వయాడక్ట్ నిర్మాణాన్ని ఏడాది కాలంలో పూర్తి చేశాం. ఇది మెట్రో ప్రాజెక్ట్ నిర్మాణంలో ఉపయోగించే స్పాన్-బై-స్పాన్ పద్ధతి కంటే పది రెట్లు వేగంగా జరుగుతుంది. మరోవైపు సూరత్‌లో ట్రాక్ బెడ్ నిర్మాణం ప్రారంభమైంది. ఇందుకోసం జపనీస్ షింకన్‌సేన్ ట్రాక్ నిర్మాణంలో ఉపయోగించిన విధానాన్నే అనుసరిస్తున్నాం. భారత్‌లో ఈ విధానం ఉపయోగించడం ఇదే తొలిసారి. ఈ ప్రాజెక్ట్‌లో మొత్తం 28 స్టీలు వంతెనలు రానున్నాయి. ఇందులో మొదటి వంతెన నిర్మాణం గుజరాత్‌లోని వల్సాద్ జిల్లాలో ప్రారంభమైంది" అని ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సీఎల్ ఒక ప్రకటనలో తెలిపింది.

ఈ రైలు కారిడార్ పొడవు 508.17 కిలోమీటర్లు. ఒకసారి ఈ రైలు సేవలు అందుబాటులోకి వచ్చాక అహ్మదాబాద్ నుంచి ముంబయి కేవలం 2.58 గంటల్లో చేరుకోవచ్చు. గుజరాత్‌లో మొత్తం 8 స్టేషన్లు ఉండగా మహారాష్ట్రలో నాలుగు స్టేషన్లు ఉన్నాయి. బుల్లెట్ ట్రైన్ తొలి ట్రయల్స్‌ను 2026లో చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ట్రయల్ రన్‌లో భాగంగా గంటకు 350 కి.మీ. వేగంతో బుల్లెట్ ట్రైన్ పరుగులు పెడుతుందని, ఇది విమానం టేకాఫ్ అయ్యే వేగంతో సమానమని తెలిపారు. అయితే, ప్రజలకు అందుబాటులోకి వచ్చాక గరిష్ఠంగా 320 కి.మీ. వేగంతో నడపనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ విలువ రూ.1.08 లక్షల కోట్లు. దీన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిర్మిస్తున్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం తన వాటా కింద రూ.10 వేల కోట్లు, గుజరాత్, ముంబయి రాష్ట్ర ప్రభుత్వాలు చెరో రూ.5 వేల కోట్లు ఎన్‌హెచ్‌ఎస్ ఆర్‌సీఎల్‌కు కేటాయించనున్నాయి. మిగిలిన మొత్తాన్ని జపాన్ ప్రభుత్వం రుణ రూపంలో అందివ్వనుంది.

# రైళ్ల రద్దు మరియు రీషెడ్యూలింగ్

వాల్తెయిర్ డివిజన్‌లోని విశాఖపట్నం-పలాస మరియు రాయగడ-విజయనగరం సెక్షన్‌పై రాతి స్లాబ్ వంతెనల పునర్నిర్మాణానికి సంబంధించి భద్రతకు సంబంధించిన ఆధునికీకరణ పనులను సులభతరం చేయడానికి రైళ్లు రద్దు చేయబడ్డాయి/రీ-షెడ్యూల్ చేయబడ్డాయి, అంటే కట్, కవర్ పద్ధతిలో RCC సెగ్మెంటల్ బాక్స్‌లను ఉంచడం. ఈ క్రింది విధంగా రద్దు చేయబడిన / రీషెడ్యూల్ చేయబడిన రైళ్ల వివరాలు:

రైళ్లు రద్దు:

1. 03.12.2023న విశాఖపట్నం నుండి బయలుదేరే రైలు నెం. 08504 విశాఖపట్నం-రాయగడ పాస్ స్పెషల్ రద్దు చేయబడుతుంది.
2. రైలు నెం. 08503 రాయగడ-విశాఖపట్నం పాస్ స్పెషల్ 04.12.2023న రాయగడ నుండి బయలుదేరుతుంది.
3. రైలు నెం. 08532 విశాఖపట్నం-పలాస ప్యాసింజర్ స్పెషల్ 03.12.2023న విశాఖపట్నం నుండి బయలుదేరుతుంది.
4. 04.12.2023న పలాస నుండి బయలుదేరే రైలు నెం. 08531 పలాస-విశాఖపట్నం ప్యాసింజర్ ప్రత్యేకం రద్దు చేయబడుతుంది.
5. రైలు నెం. 07471 పలాస-విశాఖపట్నం మెము స్పెషల్ 04.12.2023న పలాస నుండి బయలుదేరుతుంది.
6. 04.12.2023న విశాఖపట్నం నుండి బయలుదేరే రైలు నెం. 07470 విశాఖపట్నం-పలాస మెము స్పెషల్ రద్దు చేయబడుతుంది
7. 04.12.2023న విశాఖపట్నం నుండి బయలుదేరే రైలు నం. 18512 విశాఖపట్నం-కోరాపుట్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది.
8. రైలు నెం. 18511 కోరాపుట్-విశాఖపట్నం ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ 05.12.2023న కోరాపుట్ నుండి బయలుదేరుతుంది.
9. 03.12.2023న విశాఖపట్నం నుండి బయలుదేరే రైలు నం. 18530 విశాఖపట్నం-దుర్గ్ ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది.
10. 03.12.2023న దుర్గ్ నుండి బయలుదేరే రైలు నెం. 18529 దుర్గ్-విశాఖపట్నం ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది.
11. రైలు నం. 22819 భువనేశ్వర్-విశాఖపట్నం ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ 04.12.2023 న భువనేశ్వర్ నుండి బయలుదేరుతుంది.
12. రైలు నం. 22820 విశాఖపట్నం-భువనేశ్వర్ ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ 04.12.2023 న విశాఖపట్నం నుండి బయలుదేరుతుంది.
13. రైలు నెం. 18525 బ్రహ్మపూర్-విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ 04.12.2023న బ్రహ్మపూర్ నుండి బయలుదేరుతుంది.
14. 04.12.2023న విశాఖపట్నం నుండి బయలుదేరే రైలు నం. 18526 విశాఖపట్నం-బ్రహ్మపూర్ ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది.
15. రైలు నం. 17016 సికింద్రాబాద్-భువనేశ్వర్ విశాఖ ఎక్స్‌ప్రెస్ 03.12.2023న సికింద్రాబాద్‌లో బయలుదేరుతుంది.
16. రైలు నెం. 17015 భువనేశ్వర్ - సికింద్రాబాద్ విశాఖ ఎక్స్‌ప్రెస్ 04.12.2023న భువనేశ్వర్ నుండి బయలుదేరుతుంది.
17. 03.12.2023న గుంటూరు నుండి బయలుదేరే రైలు నం. 17243 గుంటూరు-రాయగడ ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది.
18. రైలు నెం. 17244 రాయగడ-గుంటూరు ఎక్స్‌ప్రెస్ 04.12.2023న రాయగడ నుండి బయలుదేరుతుంది.
19. 03.12.2023న హౌరా నుండి బయలుదేరే రైలు నం. 12839 హౌరా-ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ మెయిల్ ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది.
20. రైలు నం. 12840 ఎంజిఆర్ చెన్నై సెంట్రల్- హౌరా మెయిల్ ఎక్స్‌ప్రెస్ 03.12.2023న ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ నుండి బయలుదేరుతుంది.
21. 03.12.2023న వాస్కోడగామా నుండి బయలుదేరే రైలు నం. 18048 వాస్కోడగామా-షాలిమార్ అమరావతి ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది.

రైళ్ల రీషెడ్యూలింగ్

1. 02.12.2023న భగత్‌కి కోఠి నుండి బయలుదేరే రైలు నెం. 18574 భగత్ కి కోఠి -విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ షెడ్యూల్ ప్రకారం 20:30 గంటలకు బయలుదేరడానికి బదులుగా 03.12.2023న 03:30 గంటలకు బయలుదేరుతుంది. (7Hrs ద్వారా రీషెడ్యూల్ చేయబడింది)
2. రైలు నెం.12863 హౌరా - ఎస్ఎంవి బెంగుళూరు ఎస్ఎఫ్ ఎక్స్‌ప్రెస్ 03.12.2023న 22.55 గంటలకు హౌరాలో బయలుదేరి దాని షెడ్యూల్డ్ బయలుదేరే బదులు 04.12.2023న 02:25 గంటలకు బయల్దేరడానికి రీషెడ్యూల్ చేయబడింది (3Hrs 30 నిమిషాలకు రీషెడ్యూల్ చేయబడింది)
3. రైలు నెం.18463 భువనేశ్వర్- కెఎస్ఆర్ బెంగుళూరు ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ 05.40 గంటలకు బయలుదేరడానికి బదులుగా 04.12.2023న 09:10 గంటలకు భువనేశ్వర్‌లో బయలుదేరే విధంగా రీషెడ్యూల్ చేయబడింది. (3 గంటల 30 నిమిషాలకు మళ్లీ షెడ్యూల్ చేయబడింది)
4. రైలు నం.18464 కెఎస్ఆర్ బెంగుళూరు - భువనేశ్వర్ ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ కెఎస్ఆర్ బెంగళూరు నుండి 03.12.2023న 13.40 గంటలకు బయలుదేరడానికి బదులుగా 16:40 గంటలకు తిరిగి షెడ్యూల్ చేయబడింది. (3 గంటలు రీషెడ్యూల్ చేయబడింది)
5. రైలు నం.12867 హౌరా - పాండిచ్చేరి ఎస్ఎఫ్ ఎక్స్‌ప్రెస్ 03.12.2023న 23:25 గంటలకు హౌరాలో బయలుదేరుతుంది, దాని షెడ్యూల్ ప్రకారం బయలుదేరడానికి బదులుగా 04.12.2023న 03:05 గంటలకు బయలుదేరుతుంది. (3 గంటల 30 నిమిషాలకు మళ్లీ షెడ్యూల్ చేయబడింది)
6. రైలు నెం.22642 షాలిమార్ - తిరువనంతపురం ఎస్ఎఫ్ ఎక్స్‌ప్రెస్ 03.12.2023న 23:50 గంటలకు షాలిమార్‌ను బయల్దేరుతుంది, దాని షెడ్యూల్ ప్రకారం బయలుదేరే బదులు 04.12.2023న 02:50 గంటలకు బయలుదేరుతుంది. (3 గంటలు రీషెడ్యూల్ చేయబడింది)
7. 03.12.2023న గౌహతిలో బయలుదేరే రైలు నం.12510 గౌహతి-సికింద్రాబాద్ ఎస్ఎఫ్ ఎక్స్‌ప్రెస్ షెడ్యూల్ ప్రకారం 06:15 గంటలకు బయలుదేరడానికి బదులుగా 03.12.2023న 09:15 గంటలకు బయలుదేరుతుంది. (3 గంటలు రీషెడ్యూల్ చేయబడింది)
8. రైలు నెం.22504 దిబ్రూఘర్-కన్నియాకుమారి వివేక్ ఎక్స్‌ప్రెస్ దాని షెడ్యూల్ ప్రకారం 19:55 గంటలకు బయలుదేరడానికి బదులుగా 02.12.2023న 22:55 గంటలకు దిబ్రూఘర్‌లో బయలుదేరుతుంది. (3 గంటలు రీషెడ్యూల్ చేయబడింది)
9. రైలు నం.20895 రామేశ్వరం - భువనేశ్వర్ ఎస్ఎఫ్ ఎక్స్‌ప్రెస్ రామేశ్వరం నుండి 03.12.2023న 09:40 గంటలకు బయలుదేరడానికి బదులుగా 12:40 గంటలకు తిరిగి షెడ్యూల్ చేయబడింది. (3 గంటలు రీషెడ్యూల్ చేయబడింది)
10. రైలు నెం.18190 ఎర్నాకులం - టాటా ఎక్స్‌ప్రెస్ షెడ్యూల్ ప్రకారం 07:15 గంటలకు బయలుదేరడానికి బదులుగా 03.12.2023న 09:15 గంటలకు ఎర్నాకులం నుండి బయలుదేరుతుంది. (2 గంటలు రీషెడ్యూల్ చేయబడింది)
11. రైలు నెం.13352 అలప్పుజా-ధన్‌బాద్ బొకారో ఎక్స్‌ప్రెస్ అలప్పుజా నుండి 03.12.2023న 06:00 గంటలకు బయలుదేరడానికి బదులుగా 08:00 గంటలకు బయలుదేరుతుంది. (2 గంటలు రీషెడ్యూల్ చేయబడింది)

# చరిత్ర సృష్టించిన ప్రాంగణం ప్రారంభించడం సంతోషం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** చరిత్ర సృష్టించిన కళా ప్రాంగణాన్ని ప్రారంభించడం తనకు ఎంతో సంతోషాన్ని ఇస్తోందని సినీనటుడు నాగార్జున అన్నారు. ఏయూలో ఆధునీకరించిన అస్కిన్ స్క్వేర్ ఆరుబయలు రంగస్థలాన్ని శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ కళావేదిక చరిత్ర తెలుసుకుంటే ఎంతో సంతోషం కలుగుతోందన్నారు. నేను భవిష్యత్తులో ఇక్కడ సినిమా చిత్రీకరణకు వస్తానన్నారు. ఈ వేదిక నుంచి భవిష్యత్తులో ఎందరో కళాకారులు పుడతారన్నారు. ఈ కళావేదిక చరిత్ర వింటున్నపుడు అల్లూరి సీతారామరాజు గుర్తుకువచ్చారన్నారు. ఇంతటి ప్రేమాభిమానాలు పంచుతున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఏయూ హిందీ విభాగం గౌరవ ఆచార్యులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ మహెూన్నత సంస్కారం కలిగిన వ్యక్తిగా అక్కినేని నాగేశ్వరరావు నిలుస్తారన్నారు. తాను సొంత ఇంటిని కొనుక్కోకుండా గుడివాడ కళాశాలకు రూ.లక్ష విరాళం



ఇవ్వడం, ఏయూకు రూ 25 వేలు విరాళం ఇవ్వడం జరిగిందని నాటి సంఘటనలను విద్యార్థులకు వివరించారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి సూచించిన విధంగా, నూతన విద్య విధానానికి అనుగుణంగా విద్యార్థులకు ఓపెన్ ఎలక్టివ్స్‌గా సంగీతం, గానం, నృతం, చిత్రలేఖనం, నటన కోర్సులను అందించడం జరుగుతుందన్నారు. రెండున్నర దశాబ్దాలుగా నిరాదరనకు గురైన ఈ ప్రాంగణాన్ని దాతల సహకారంతో, ప్రభుత్వం అందజేసి నాడు-నేడు నిధులతో పూర్తిస్థాయిలో ఆధునీకరించి కళాకారులకు వీలుగా అందుబాటులోనికి తీసుకువస్తున్నామన్నారు. నేటి నుంచి ఈ ప్రాంగణాన్ని నామమాత్రము రుసుముతో సాంసృతిక కార్యక్రమాలకు అందిస్తామన్నారు. కార్యక్రమంలో హీరో అక్కినేని అఖిల్, నాగార్జున సోదరి సుశీల, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, రెక్టార్ ఆచార్య కె.సమత తదితరులు పాల్గొన్నారు. ఏయూ-సెయింట్ లూక్స్ ఆడియో ఇంజనీరింగ్ కోర్సుల పోస్టర్‌ను నాగార్జున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సినీ గాయకుడు ధనుంజయ్ నాగార్జున నటించిన పలు చిత్రాలలో గీతాలను ఆలపించి అలరించారు. సినీనటుల ఆగమనంతో పెద్దసంఖ్యలో విద్యార్థులు ప్రాగణంలో సందడి చేసారు. వారితో ఫోటోలు తీసుకోవడానికి యువతీ, యువకులు పోటీపడ్డారు. పండుగ వాతావరణం వర్సిటీలో కనిపించింది.

# 12వ వార్డులో 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకి గ్యారంటీ'



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ తూర్పు నియోకవర్గం, 12వార్డు ps no. 5,7,54, సంతపాలెం ఏరియాలో 'బాబు ష్యురీటీ భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమం వార్డు ఇన్‌ఛార్జి ఒమ్మి అప్పలరాజు అధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి వారి వివరాలు అడిగి నమోదు చేసి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వారికి ఇచ్చే పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు గాడి సత్యం, పార్లమెంట్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఒమ్మి పాలారావు, వార్డు సెక్రటరీ పోతిన భరత్, bla నంబారు గోపి, దుక్క చంటీ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీఒక్కరికీ ఓటుహక్కు



**విజయనగరం:** ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా వచ్చే ఫారమ్ 6, 7, 8 పరిశీలన 15 రోజుల్లోనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి స్పష్టం చేశారు. ఇతర ధరఖాస్తులను 30 రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై వివిధ నియోజకవర్గాల ఈఆర్‌ఓలు, ఆర్‌డిఓలు, ఏఈఆర్‌ఓలు, ఎన్నికల డిటిలతో కలెక్టరేట్ నుంచి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలాల వారీగా సమీక్షించారు.

ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ, ధరఖాస్తు అయినా 30 రోజుల్లోపే పూర్తి చేయాలని ఆదేశించారు. అనామలీస్‌కు సంబంధించి డిసెంబరు 5లోగా పూర్తి చేయాలని గడువు విధించారు. జాబితాలో ఒకే డోరు నెంబరుతో అధికంగా ఓటర్లు ఉన్నవారిని, ఒకే ఇంటిలో పది మంది కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్నవాటిని వెంటనే పరిశీలించి సరి చేయాలన్నారు. అలాగే వందేళు దాటిన వారు జిల్లాలో 23 మంది వరకు ఉన్నారని, వీరి ఇళ్లకు వెళ్లి తనిఖీ నిర్వహించాలని సూచించారు. కొంతమంది పేర్లు ఓటర్ల జాబితాలో కనిపించడం లేదన్న ఫిర్యాదులు వస్తున్నాయని, అటువంటి వాటిని పరిశీలించి అర్హులైన వారి పేర్లను చేర్చాలని ఆదేశించారు. మరణించిన వారి పేర్లు జాబితాల్లో ఉన్నాయన్న ఫిర్యాదులు కూడా అందుతున్నాయని, మరణించిన కుటుంబ సభ్యులకు నోటీసు ఇచ్చి పేర్లు తొలగించాలని సూచించారు. దీనికోసం మరణ ధృవీకరణ పత్రం అక్కరలేదని, పంచానామా నిర్వహించి కూడా వారి పేర్లను జాబితాలనుంచి తొలగించవచ్చునని చెప్పారు. నవంబరు 30 నాటికి మరణించిన వారి పేర్లను జాబితాలనుంచి తొలగించి, ఖచ్చితమైన జాబితాలను రూపొందించాలని ఆదేశించారు. తప్పుడు ఫిర్యాదులు, తప్పుడు ధృవీకరణలు ఇచ్చినవారిపై చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే శని, ఆదివారాల్లో జరిగే ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంపై దృష్టిపెట్టి, అర్హులైన వారందరినీ ఓటర్లుగా చేర్పించాలని చెప్పారు. ముఖ్యంగా 18, 19 ఏళ్లవారిపై దృష్టి సారించాలని, అందరినీ ఓటర్లుగా నమోదు చేయాలని కోరారు. అలాగే వ్యతిరేక వార్తలపైనా, రాజకీయ పార్టీలు ఇచ్చే ఫిర్యాదులపైనా స్పందించి, వారం రోజుల్లోగా తగిన చర్యలను తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్‌ఓ ఎస్‌డి అనిత, ఆర్‌డిఓలు, ఇఆర్‌ఓలు పాల్గొన్నారు.

# బవులవాడలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలో గల బవులవాడ గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఆంధ్రప్రదేశ్ ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు, మండల వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు పెద్ది శెట్టి గోవింద, ముందుగా మా నమ్మకం నువ్వే జగనన్న బోర్డు ప్రారంభించి ఆ గ్రామంలో జరిగినటువంటి సంక్షేమ పథకాల ద్వారా ఏ పథకానికి ఎంత ఖర్చు పెట్టారో వివరాలను బోర్డుపై పొందుపరిచారు. గ్రామ ప్రజలతో జగనే మళ్లీ ఎందుకు ఆంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రి అవ్వాలని వివరాలను ప్రతి ఒక్కరికి చెప్పడం జరిగింది, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జగనన్న ఇచ్చే పథకాల అమలు తీరును అభినందించారు. అలాగే వాలంటీర్లు అందరికీ జగనన్నే మా నమ్మకం అనే కిట్లను పంపిణీ చేశారు. సాయంత్రం ఐదు గంటలకు రామాలయం దగ్గర వైఎస్‌ఆర్సిపి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోవైస్ గ్రామ సర్పంచ్ మజ్జి లక్ష్మి, గ్రామ వైఎస్‌ఆర్సిపి అధ్యక్షుడు మజ్జి వెంకట అప్పారావు, ఏఎంసీ డైరెక్టర్ దాడి కుమార్, సచివాలయ కన్వీనర్ నక్క రమణ, జే రామకృష్ణ, శ్రీను, బుజ్జి, వార్డు మెంబర్లు అధికారి వెంకట్రావు, ఎండిఓ, పిఓపిఆర్డి, ఎంఎల్‌ఓ, వాలంటీర్లు, గృహ సారథులు, గ్రామ వైఎస్‌ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్తీక మాసంలో భారీ అన్న సంతర్పణ కార్యక్రమలు



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలంలో పలు గ్రామాలలో క్షీరాబ్ది ద్వాదశిని పురస్కరించుకొని ఈరోజు పలు గ్రామాల్లో భారీ అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. మేజర్ పంచాయతీ కొత్తకోట గ్రామంలో కూడా శ్రీ శ్రీనివాస భజన మండలి ఆధ్వర్యంలో కార్తీక మాసంలో క్షీరాబ్ది ద్వాదశి పురస్కరించుకుని భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఏకాదశి రోజు భజన మండలి సభ్యులు ఉపవాస దీక్ష తీసుకొని రాత్రి అంతా జాగరణ చేసి శివ, హరి నామ సంకీర్తనలు, భజనలు చేయడం అనవాయితీగా వస్తుందిని గత 25 సంవత్సరాలుగా క్షీరాబ్ది ద్వాదశి పురస్కరించుకొని భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నామని శ్రీ శ్రీనివాస భజన మండలి సభ్యులు తెలిపారు. ఈరోజు మహా అన్న సమారాధన కార్యక్రమానికి సుమారు 3500 మంది భక్తులు అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త ముత్యాల వెంకటేశ్వర రావు, డీసీసీబీ డైరెక్టర్ గుమ్మడు సత్యదేవ్, కొత్తకోట సర్పంచ్ కోన లోవ రాజు, ఉప సర్పంచ్ పందల దేవా, హై స్కూల్ చైర్మన్ అడ్డురి నానాజీ వైస్సార్సీపీ జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ దంట్ల నాగ సీత లక్ష్మి, ఎంపీటీసీ లక్ష్మి శంకర్, తేదేపా పార్టీ చోడవరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కోట నీలవేణి, కోట గోవింద్ పలు పార్టీల, నాయకులు, సభ్యులు పాల్గొన్నారు. కొత్తకోట జడ్పీ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కూసుమంచి నాగేశ్వరావు హిందూ ధర్మం కోసం ప్రజలకు ప్రత్యేక ఉపన్యాసం ఇవ్వటం జరిగింది.

# టాలెంట్‌నోమిక్స్ ఇండియా 8వ వార్షిక గ్లోబల్ లీడర్‌షిప్ కాన్ఫరెన్స్




న్యూఢిల్లీ, భారతదేశం నవంబర్ 24, 2023: TalentNomics India, KAS జపాన్ సహకారంతో, 8వ వార్షిక గ్లోబల్ లీడర్‌షిప్ కాన్ఫరెన్స్‌ను నవంబర్ 24, 2023న, హెూటల్ హాలిడేఇన్, ఏరోసిటీ, న్యూఢిల్లీలో నిర్వహించింది.

"ఇంట్లో ఈక్విటీ, ఎడ్యుకేషన్‌లో, వర్క్‌ప్లేస్‌లో మరియు సొసైటీలో" అనే ఇతివృత్తంతో జరిగిన ఈ కాన్ఫరెన్స్, జ్ఞాన యుక్తమైన చర్చలు, సాధికార సంభాషణలు మరియు జీవితంలోని అన్ని రంగాలలో ఈక్విటీని పెంపొందించడానికి భాగస్వామ్య నిబద్ధతతో నిండిన రోజు.

గత ఎనిమిదేళ్లలో, టాలెంట్‌నోమిక్స్ ఇండియా చెరగని ముద్ర వేసింది, 3000 మందికి పైగా వ్యక్తులను ప్రభావితం చేసింది, 100 గ్లోబల్ లీడర్‌లతో నిమగ్నమై ఉంది మరియు 40 సంస్థలతో సహకరించింది. వారి అచంచలమైన అంకితభావం ప్రపంచ నాయకత్వం మరియు ఈక్విటీకి చురుకుగా దోహదపడుతుంది, ప్రకృతి దృశ్యం అంతటా సానుకూల అలల ప్రభావాన్ని సృష్టిస్తుంది.

ఈ రోజు సుసంపన్నమైన చర్చలు మరియు తెలివైన ప్రదర్శనలతో నిండి పోయింది. నికితా సింగ్లా మరియు అనీష్ పట్నాయక్ ప్రారంభ వ్యాఖ్యలతో ఇదంతా ప్రారంభమైంది. ఇప్సితా కతురియా వ్యవస్థాపకులు మరియు సీఈఓ టాలెంట్‌నోమిక్స్ ఇండియా మరియు జపాన్‌లోని రాబియా బ్రౌర్ కంట్రీ ప్రతినిధి, రీజనల్ ఎకనామిక్ ప్రోగ్రామ్ ఆసియా డైరెక్టర్, కెఎఎస్ జపాన్ నుండి స్ఫూర్తిదాయకమైన పదాలతో ఒక రోజు కోసం టోన్ సెట్ చేయబడింది. భూటాన్‌లోని UNFPA ఇండియా & కంట్రీ డైరెక్టర్ రెసిడెంట్ రిప్రజెంటేటివ్, ఈవెంట్‌కు ముఖ్య స్పీకర్ శ్రీమతి ఆండ్రియా వోజ్నార్ ఈక్విపర్స్‌ను రూపొందించ డంలో అమూల్యమైన అంతర్దృష్టులను పంచుకున్నారు. హాజరైనవారు శిల్పా అజ్వానీ మరియు హీనా హండాతో "బ్యాలెన్సింగ్ ది స్కేల్స్: ఎక్స్‌ప్లోరింగ్ జెండర్ ఈక్విటీ ఇన్ ఫ్యామిలీస్" మరియు సుహేలా ఖాన్, పరిణీతా లక్రా మరియు పవేష్ రసానియాలతో మనోహరమైన "పయనీర్స్ ఆఫ్ పారిటీ" కేస్ స్టడీ వంటి సెషన్‌లను పరిశీలించారు.

మధ్యాహ్నం చర్చలు డాక్టర్ ఊర్వశి సాహ్ని, మహేశ్వర్ పెరి మరియు ఇతరులతో "ఎడ్యుకేషన్ ఫర్ ఈక్విటీ", అలాగే క్రిస్టియన్ ఎచ్లే, ఎమని కుమార్, మితాలి నికోర్ మరియు సారిక చక్రవర్తి నేతృత్వంలోని "అర్బన్ స్పేసెస్‌ను పునర్నిర్వచించడం"లో లోతైన డైవ్‌ను కవర్ చేశాయి. ది అంటారా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు - డైరెక్టర్ అశోక్ అలెగ్జాండర్ చేత ప్రభావవంతమైన "క్లోజింగ్ మానిఫెస్టో"తో ఈ రోజు ముగిసింది, మాకు మరింత సమానమైన భవిష్యత్తు కోసం సాధికారత మరియు దృక్పథాన్ని మిగిల్చింది.

టాలెంట్‌నోమిక్స్ ఇండియా యొక్క దార్శనిక వ్యవస్థాపకురాలు మరియు సీఈఓ అయిన ఇప్సితా కతురియా తన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ, "మా ప్రయాణం నిరంతర వృద్ధి మరియు ప్రభావంతో కూడుకున్నది. మార్పును నడిపించడంలో మరియు మరింత సమగ్ర ప్రపంచాన్ని సృష్టించడంలో మేము ముందంజలో ఉన్నందుకు గర్విస్తున్నాము" అని పేర్కొంది.

కెఎఎస్ జపాన్ దేశ ప్రతినిధి రబీయా బాయర్ ఈ భావాన్ని ప్రతిధ్వనిస్తూ, "టాలెంట్‌నోమిక్స్‌తో కలిసి భారతదేశం కెఎఎస్ జపాన్‌లో మా మిషన్‌తో సజావుగా జతకట్టింది. కలిసి, మేము మరింత సంపన్నమైన సమాజాలను రూపొందించడానికి మరియు ప్రపంచ వ్యాప్తంగా ప్రభావవంతమైన నాయకులను కనెక్ట్ చేయడానికి కృషి చేస్తాము. మా విశిష్ట వక్తల నుండి మేము విన్న అద్భుతమైన కథనాలు, చొరవలు మరియు సూచనలు విధాన మెరుగుదలకు దారితీస్తాయి మరియు చివరికి మారుతాయి"

కెఎఎస్ జపాన్ గురించి: 1955లో స్థాపించబడింది, కెఎఎస్ జపాన్ అనేది ప్రభుత్వం, వ్యాపారం, విద్యాసంస్థలు మరియు వెలుపల ఉన్న నాయకులను కలుపుతూ ప్రపంచ పాదముద్రతో కూడిన రాజకీయ పునాది. 100 కంటే ఎక్కువ దేశాలలో ఉనికిని కలిగి ఉన్నందున, వారు ప్రపంచవ్యాప్తంగా సంపన్న సమాజాలను రూపొందించడానికి అంకితభావంతో ఉన్నారు.

టాలెంట్‌నోమిక్స్ ఇండియా గురించి: టాలెంట్‌నోమిక్స్ ఇండియా, లాభాపేక్ష లేని సంస్థ, లింగ-సమాన విశ్వాన్ని సృష్టించడానికి అంకితం చేయబడింది- ఈక్విపర్స్. వారి సమగ్ర విధానం మహిళా నాయకుల సమూహాన్ని పెంపొందించడం, బహుముఖ అభ్యాసం మరియు నెట్‌వర్కింగ్ అవకాశాలను అందించడం మరియు విభిన్న బృందాలను నిర్మించడంలో సంస్థలకు మద్దతు ఇవ్వడంపై దృష్టి పెడుతుంది.

8వ వార్షిక గ్లోబల్ లీడర్‌షిప్ కాన్ఫరెన్స్ ఈ రెండు సంస్థల నిబద్ధతకు నిదర్శనం, జీవితంలోని అన్ని కోణాల్లో ఈక్విటీని అన్వేషించడానికి మరియు నడిపించడానికి ఆలోచనాపరులు, ప్రభావశీలులు మరియు మార్పు చేసేవారిని ఒకచోట చేర్చింది.

# ఉత్కళ్ సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా భజన కార్యక్రమం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉత్కళ్ సాంస్కృతిక సమాజం విశాఖపట్నంలో ఘనంగా హరే రామ, హరే కృష్ణ భజన కార్యక్రమం జరిగింది. సిరిపురం వాల్టేర్ క్లబ్ సమీపంలో గల శ్రీ జఘన్నాథ్ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉదయం నుండి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించడం జరింగింది. పెద్ద సంఖ్యలో భక్తులు జగన్నాథ్ స్వామిని, బాలరాముడు, సుభద్రలను దర్శించుకొని, శ్రీ రామచంద్ర ప్రభువు, శ్రీ కృష్ణభగవాన్‌ల నామ సంకీర్తన చేశారు. ఉదయం నుండి స్వామి వారిని, భజన, నృత్యలతో పూజించారు, ఉత్కాల్ సాంస్కృతిక సమాజ్ విశాఖపట్నం వారు వచ్చిన వారందరికీ అల్పాహారం, మధ్యాహ్నం ప్రసాదం ఏర్పాటు చేశారు. దేవాలయ ప్రాంగణం లో ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించారు, ప్రెసిడెంట్ జె.కి. నాయాక్, విమల మహంతో జనరల్ సెక్రటరీ, మహేశ్వరీ సాహు, మహేశ్వర బెహరా, చిత్తరాంజన్ సాహు, ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.







# అన్నవరం, సింహాద్రి అప్పన్న ఆలయాల్లో టీమిండియా కోచ్ ప్రత్యేక పూజలు



టీమిండియా తాత్కాలిక కోచ్ వీవీఎస్ లక్ష్మణ్ వివిధ పుణ్యక్షేత్రాల్లో సందడి చేశారు. ఆయన అన్నవరంలోని సత్య నారాయణ స్వామి ఆలయాన్ని, సింహాచలంలోని వరాహ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆయా పుణ్య క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు చేశారు. రెండు చోట్లా దర్శనం చక్కగా జరిగిందని లక్ష్మణ్ వెల్లడించారు. దీనికి సంబంధించిన ఫొటోలను వీవీఎస్ లక్ష్మణ్ సోషల్ మీడియాలో పంచుకున్నారు.

రెగ్యులర్ కోచ్ రాహుల్ ద్రావిడ్ పదవీకాలం వన్డే వరల్డ్ కప్‌తో ముగిసింది. ద్రావిడ్ తిరిగి టీమిండియా కోచ్ బాధ్యతల్లో కొనసాగేందుకు విముఖత చూపుతుండడంతో, బీసీసీఐ లక్ష్మణ్ వైపు చూస్తోంది. లక్ష్మణ్ ఇప్పటికే బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్సీఏ) హెడ్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కొన్ని సిరీస్‌లలో టీమిండియాకు కోచ్ గానూ వ్యవహరించారు.

ప్రస్తుతం ఆస్ట్రేలియాతో ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌కు కూడా లక్ష్మణే టీమిండియా కోచ్. త్వరలోనే టీమిండియా పూర్తిస్థాయి కోచ్‌గా వీవీఎస్ లక్ష్మణ్ పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.




# శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవంలో పాల్గొన్న ఎం.వి.ఆర్.



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** చోడవరం నియోజకవర్గం కొత్తకోట గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవంలో ప్రముఖ వాణిజ్య వేత్త ముత్యాల వెంకటేశ్వరరావు, ఆయన తనయుడు ముత్యాల సతీష్ పాల్గొన్నారు. ముందుగా వీరికి గ్రామ ప్రజలు అడుగడుగున పుష్పాలతో ఘన స్వాగతం పలికి వెంకటేశ్వర స్వామి ఆలయానికి తీసుకొని వెళ్ళి అక్కడ ఎం.వి.ఆర్ చేత ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వెంకటేశ్వరరావు, సతీష్‌లకు చిరు సత్కారం చేశారు. అనంతరం ఎంవిఆర్ తనయుడు ముత్యాల సతీష్ మాట్లాడుతూ కొత్తకోట గ్రామంలో నిర్వహిస్తున్న వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవానికి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే గ్రామ ప్రజలు తమపై చూపిస్తున్న అభిమానం ఎప్పటికీ మర్చిపోలేము అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఎంవిఆర్ యువసేన సభ్యులు, సంజు టీం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.







VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676